


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 295, పేజీలు - 08




సోమవారం, ఏప్రిల్ 13, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# ఇరాన్‌తో శాంతి చర్చలు విఫలం

## - ఇక మిగిలింది కూడా ముగించేస్తామన్న ట్రంప్

- అమెరికా - ఇరాన్ మధ్య విఫలమైన ఉన్నతస్థాయి శాంతి చర్చలు
- కీలకమైన హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని సంచలన ప్రకటన
- అణు కార్యక్రమంపై ఇరాన్ రాజీపడకపోవడమే ప్రధాన కారణం
- అమెరికా సైన్యం దేనికైనా సిద్ధంగా ఉందని ట్రంప్ స్పష్టం

**ఇరాన్-అమెరికా మధ్య పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో జరిగిన కీలక చర్చలు విఫలమయ్యాయి. ఈ పరిణామంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే సంచలన నిర్ణయం తీసుకున్నారు. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తక్షణమే దిగ్బంధించాలని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించినట్లు ప్రకటించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు.**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జరిగిన కీలక శాంతి చర్చలు తీవ్ర నిరాశను మిగిల్చాయి. సుమారు 21 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ హై-వోల్టేజ్ సమావేశాల్లో ఎలాంటి ఒప్పందం కుదరలేదు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందాలు ఈ ప్రతిష్ఠాత్మక చర్చల్లో పాల్గొన్నాయి. ఇరాన్ తన అణ్వాయుధ కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్లకు ఇరాన్ ప్రతినిధులు ససేమిరా అనడంతో చర్చలు అర్ధాంతరంగా విఫలమయ్యాయి. తాము తుది, అత్యుత్తమ ఆఫర్ ఇచ్చామని, ఇరాన్ దాన్ని అంగీకరించలేదని వాన్స్ తెలిపారు. ఈ పరిణామంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో ఇరాన్ పని పడతామని, ఆ దేశాన్ని పూర్తిగా అంతం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ చర్చల్లో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది.

చర్చలు విఫలమైన వెంటనే ట్రంప్ సోషల్ మీడియా వేదికగా సంచలన ప్రకటన చేశారు. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధిలో అమెరికా నౌకాదళం దిగ్బంధనం ప్రారంభిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ మార్గం గుండా ప్రయాణించే, బయటకు వచ్చే ప్రతి నౌకను అడ్డుకోవాలని నేవీని ఆదేశించారు. ఇరాన్‌కు అక్రమంగా టోల్ చెల్లించిన నౌకలను అంతర్జాతీయ జలాల్లో ఎక్కడికక్కడ నిలిపివేస్తామన్నారు. అమెరికా నౌకలపై ఇరాన్ దళాలు కాల్పులు జరిపితే వారిని నరకానికి పంపుతామని ట్రంప్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.అమెరికా డిమాండ్లను ఇరాన్ తీవ్రంగా తప్పుబట్టింది. అణ్వాయుధాలపై

2లో..

# చివరి 'బ్రహ్మాస్త్రం' ప్రయోగించిన విజయ్

## ఇక సైకిల్ టూ సీఎం సీటే



**చెన్నై (ప్రశ్న న్యూస్)** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయి. డీఎంకే, టీవీకే, ఏఐఏడీఎంకే పార్టీలు నువ్వా.? నేనా.? అన్నట్లుగా ప్రచార పర్వాన్ని వేగవంతం చేశాయి. అయితే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పుడు అందరి దృష్టి దళపతి విజయ్ పైనే ఉంది. సినిమాల్లో తన నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకున్న విజయ్ ఆ తర్వాత టీవీకే పార్టీ పెట్టిన విషయం తెలిసిందే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఆయన బరిలోకి దిగుతున్నారు. దాంతో అరవ రాజకీయాలు ఇప్పుడు విజయ్ చుట్టూనే తిరుగుతున్నాయి. విజయ్ ఎన్నికల ప్రచారం కూడా అదే రేంజ్ లో సాగుతోంది. ఎక్కడ చూసినా ఇసుకేస్తే రాలనంత జనం బహిరంగ సభలకు లక్షల్లో తరలివస్తున్నారు. కారుపై ర్యాలీ చేస్తే రోడ్డుకు ఇరువైపులా వేలాదిమంది గుమికూడి స్వాగతం పలుకుతున్నారు. ఇక సోషల్ మీడియాలో విజయ్ ఒక్క ట్వీట్ పెడితే నిమిషాల్లో లక్షల వ్యూస్ లైక్స్ వస్తున్నాయి. దాంతో ప్రత్యర్థులకు విజయ్ కంటిమీద కునుకు

2లో..

# రాష్ట్రంలో కాంగ్రెస్ 'దోచుకో-దాచుకో' పథకం

## - కేటీఆర్ తీవ్ర విమర్శలు

- సీఎం రేవంత్ దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం అన్న కేటీఆర్
- తెలంగాణాలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల చీకటి దోస్తీ
- సింగరేణిలో అవినీతి ఆపకపోతే ప్రతి బొగ్గు గనిపై అగ్గిపుట్టిస్తామని హెచ్చరిక




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 'దోచుకో-దాచుకో' అనే కొత్త పథకాన్ని ప్రారంభించిందని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ అవినీతి, దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్యాతనపల్లి మున్సిపాలిటీకి ఎన్నికైన బీఆర్ఎస్ కౌన్సిలర్ల అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అంతటి భారీ అవినీతిపరుడైన ముఖ్యమంత్రి దేశంలోనే మరొకరు లేరని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్,

2లో..

# ఉద్యోగులు కూటమి వైపేనా.?

## - చంద్రబాబు ఆలోచన అదేనా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను దగ్గరకు చేర్చుకుంటుంది. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు దూరం పెడితే కూటమి ప్రభుత్వం మాత్రం అక్కున చేర్చుకుంటుంది. ఏ ఎన్నికల్లో అయినా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కూడా ప్రభుత్వ ఉద్యోగులది కీలక పాత్ర. వారిని అక్కున చేర్చుకోవడంతో గత ప్రభుత్వానికి తమ పాలనకు మధ్య వ్యత్యాసం చూపిస్తే చాలు తమకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కావచ్చు సాధారణ ఎన్నికల్లోనూ గెలుపునకు వారు ముఖ్య భూమిక పోషిస్తారు. నిత్యం ప్రజల్లో తిరిగే ఉద్యోగులు మౌత్ టాక్ తో ప్రభుత్వ పాలన పట్ల పాజిటివ్ టాక్ తేగలరన్నది చంద్రబాబు భావన.

### ప్రతి నెల ఒకటో తేదీ..

అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. గతంలో మాదిరిగా ఉద్యోగులను వేధించకుండా, సస్పెన్షన్లు వంటివి చేయకుండా ఎక్కువగా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షలతోనే చంద్రబాబు సరిపెడుతున్నారు. మరొకవైపు గత ప్రభుత్వంలో జీతం ఎప్పుడు వస్తుందో రాదో తెలియని పరిస్థితి నుంచి ఒకటో తేదీ నాడు నిధులు జమ అవుతాయన్న నమ్మకాన్ని కలిగించారు. దీంతో పాటు గత ప్రభుత్వంలో బకాయిలు పెట్టిన దాదాపు ఏడు వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారు. దీంతో చాలా వరకూ ఉద్యోగులు ఆనందం లో ఉన్నారు.

### రిటైర్డ్ అయిన ఉద్యోగులకు..

గత ప్రభుత్వం రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లింపులు జరపలేదు.ప్రావిడెంట్ ఫండ్ కింద 1,847.83 కోట్లు, గ్రాట్యుటీ కింద 3,411.03 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద 1,800 కోట్లు, పోలీసులకు అదనపు సరెండర్ లీవుల కింద 223.47 కోట్లు విడుదల చేశారు. గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ నిమిత్తం 4,793 మంది ఉద్యోగులకు రూ.76

2లో..

# దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్

## - ఈ నెల 14న ప్రారంభం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టానికి సిద్ధమవుతోంది. భారతదేశంలోనే మొట్టమొదటి దేశీయ, ఓపెన్-యాక్సెస్ క్వాంటం కంప్యూటర్లను అమరావతిలో ఆవిష్కరించనున్నారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 14న ముఖ్యమంత్రి చంద్రబాబు వీటిని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా కీలక వివరాలు పంచుకున్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'అమరావతి 1ఎస్', 'అమరావతి 1క్యు' పేరుతో

2లో..

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

- తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల
- సెకండియర్‌లో అత్యధిక పాస్ పర్సంటేజ్
- మళ్లీ సత్తాచాటిన బాలికలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు రిలీజ్ అయ్యాయి. ఉదయం 11 గంటలకు తెలంగాణ ఇంటర్ బోర్డు ఫలితాలను విడుదల చేసింది. రాష్ట్రంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండియర్ కలిపి మొత్తం దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక సెకండియర్‌లో 70.58 శాతం మంది స్టూడెంట్స్ పాస్ అయ్యారు. ఇక ఈసారి పరీక్షలు జరిగిన 25 రోజుల్లోనే రిజల్ట్స్‌ను విడుదల చేయడం విశేషం. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక

2లో..

# డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా తెలంగాణ

- రాష్ట్రవ్యాప్తంగా 35 రిహాబిలిటేషన్ సెంటర్లు
- మత్తు విముక్త తెలంగాణే లక్ష్యం
- గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక విభాగాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే నార్కోటిక్ విభాగంతో పాటు ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి మత్తుపై ఉత్తుపాదం మోపుతోంది. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి, కొకైన్ ఇతర డ్రగ్స్ ముఠాలను కట్టడి చేస్తున్నారు. ఇటీవల కాలంలో చాలా చోట్ల దాడులు నిర్వహించి పలువుర్ని అరెస్టు చేశారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం ఒక సామాజిక

2లో..

# నీటిని పొదుపుగా వాడుకోవాలి

## - హైదరాబాద్ వాసులకు జలమండలి ఎండీ రిక్వెస్ట్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరాన్ని వేసవి తాపం గడగడలాడిస్తోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పడిపోతున్న భూగర్భ జలాల మట్టాల నేపథ్యంలో తాగునీటి సరఫరా నిర్వహణ జలమండలికి సవాలుగా మారింది. ఈ క్లిష్ట సమయంలో నీటి వినియోగంపై ప్రతి పౌరుడు ప్రత్యేక

2లో..

# ముగిసిన 'స్వర' ప్రస్థానం

## - గాయని ఆశా భోంస్లే అస్తమయం



**ముంబై (ప్రశ్న న్యూస్)** భారతీయ చలనచిత్ర సంగీత సామ్రాజ్యంలో తన గళంతో అద్భుతాలు సృష్టించిన దిగ్గజ గాయని ఆశా భోంస్లే (92) ఇకలేరు. గత కొన్ని రోజులుగా గుండె, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతోన్న ఆమెను కుటుంబసభ్యులు ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి కన్నుమూసినట్లు ఆమె కుమారుడు ఆనంద్ ఆదివారం వెల్లడించారు. ఆమె మరణవార్త తెలియగానే యావత్ సినీ ప్రపంచం దిగ్భ్రాంతికి లోనైంది. ఆశా భోస్లే మరణం భారతీయ సినీ రంగానికి తీరని లోటు అని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నెటిజన్లు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1933లో సంగీత నేపథ్యం ఉన్న మంగేష్కర్ కుటుంబంలో జన్మించిన ఆశా భోంస్లే కేవలం 9 ఏళ్ల ప్రాయంలోనే గాయనిగా తన వృత్తిని ప్రారంభించారు. తన సోదరి, దివంగత లతా

2లో..

# టీఆర్ఎస్ గా మారనున్న బీఆర్ఎస్.?

## ఆసక్తి రేపుతున్న కేటీఆర్ వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మార్పు చేసే అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలో బీఆర్ఎస్ కారకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. నూతన మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఇక ఈసారి వచ్చేది బీఆర్ఎస్సేనని కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అలాగే రాబోయే ఎన్నికల వ్యూహాలపై మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ పార్టీతోనూ బీఆర్ఎస్‌కు పొత్తులు లేదా సర్దుబాట్లు ఉండబోవని కేటీఆర్ స్పష్టం చేశారు. తమకు

2లో..

# ఇరాన్‌తో శాంతి చర్చలు విఫలం

అమెరికా అహేతుకమైన, చట్టవిరుద్ధమైన షరతులు పెట్టిందని ఇరాన్ విదేశాంగ శాఖ విమర్శించింది. యుద్ధం ద్వారా సాధించలేని వాటిని సుదీర్ఘ చర్చల ద్వారా పొందాలని అమెరికా చూస్తోందని, దానికి తాము స్పష్టంగా 'నో' చెప్పామని ఇరాన్ స్పష్టం చేసింది. మరోవైపు హార్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తే ప్రపంచవ్యాప్తంగా చమురు, ఆహార భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని యూఎన్ ఇంధన సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ శాంతి చర్చలకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, అక్కడి సైనిక ఉన్నతాధికారులు మధ్యవర్తిత్వం వహించారు. ఇరు పక్షాలు అంగీకరిస్తే భవిష్యత్తులోనూ చర్చలకు సహకరిస్తామని పాకిస్థాన్ ప్రకటించింది. ప్రస్తుతం అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో భారీ ప్రాణనష్టం సంభవించింది. ఇప్పటివరకు 3,375 మృతదేహాలను గుర్తించగా, వారిలో వందలాది మంది చిన్నారులు ఉన్నారు. చర్చల వైఫల్యంతో ఈ భయంకర యుద్ధం మరింత వినాశనానికి దారి తీస్తుందని అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఆందోళన చెందుతోంది.

# చివరి 'బ్రహ్మాస్త్రం' ప్రయోగించిన విజయ్

లేకుండా చేస్తున్నారు. అయితే తనకున్న కోట్లాది మంది ఫ్యాన్స్ ను విజయ్ ఓటు బ్యాంక్ గా మార్చుకుంటారా.? లేదా.? అన్నది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అయితే విజయ్ ఎన్నికల ప్రచారానికి ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నా ఆయన బహిరంగ సభలు, ర్యాలీలు చాలా చోట్ల రద్దు అవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే విజయ్ పాల్గొనాల్సిన అనేక రాజకీయ ప్రచార కార్యక్రమాలు అనూహ్యంగా రద్దు అవుతున్నాయి. దీనికి గల కారణాలు తెలియడం లేదు. ఓవైపు భద్రతా కారణాల దృష్ట్యా ఎన్నికలకు ముందు మరో కరూర్ లాంటి ఘటన జరగకుండా విజయ్ జాగ్రత్త పడుతున్నట్లు అనిపిస్తోంది. ఇప్పుడున్న తక్కువ సమయంలో కరూర్ లాంటి తొక్కిసలాట జరిగితే విజయ్ పార్టీకి పెద్ద మైనస్ అవుతుంది. అందువల్లనే విజయ్ కావాలనే ర్యాలీలు, బహిరంగ సభలను రద్దు చేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు మాట్లాడుకుంటున్నారు.మరోవైపు తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి ఇంకా వారం రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో విజయ్ తన చివరి బ్రహ్మాస్త్రం అయిన సైకిల్ ను ప్రయోగించారు. విజయ్ సైకిల్ మీద ఎన్నికల ప్రచారం నిర్వహించి అందరినీ ఫిదా చేశారు. గతంలోనూ చాలాసార్లు విజయ్ సైకిల్ పై వెళ్లి ఓటు వేసిన విషయం తెలిసిందే. అప్పట్లో ఆయన సైకిల్ వెంట వేలాది ఫ్యాన్స్ తరలివచ్చారు. ఇప్పుడు అదే అస్త్రాన్ని విజయ్ ప్రయోగించినట్లు స్పష్టం అవుతోంది. విజయ్ సైకిల్ మీద విజిల్ వేసుకుంటూ ఓటర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేశారు. దాంతో విజయ్ కూడా మనలాంటి ఓ సామాన్యుడే అన్న సంకేతం రాష్ట్ర ప్రజలకు వెళ్లాలని విజయ్ భావిస్తున్నారు. ఇక విజయ్ సైకిల్ తొక్కిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతున్నాయి. సైకిల్ తొక్కినోళ్లు ఓడినట్లు చరిత్రలో లేదు అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే విజయ్ సైకిల్ టూ సీఎం సీటు గ్యారంటీ అని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక విజయ్ ఈ సారి రెండు చోట్ల పోటీ చేస్తున్నారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి ఆయన బరిలోకి దిగుతున్నారు. ఇక తమిళనాడులోని 234 నియోజకవర్గాలకు గాను ఒకే దశలో ఏప్రిల్ 23న ఎన్నికలు జరుగనున్నాయి. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# ఉద్యోగులు కూటమి వైపేనా.?

కోట్ల చెల్లింపులు జరిగాయి. మొత్తం 7,059 కోట్ల మేరకు బిల్లుల చెల్లింపు చేపట్టింది. తాజాగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు భారీ ఊరట లభించింది. పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ మరియు సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు ప్రారంభమయ్యాయి. దాదాపు 2950 కోట్ల చెల్లింపులు విడుదలయ్యాయి.ఈ మొత్తాలు సంబంధిత రిటైర్డ్ ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి. సర్వీస్‌లో ఉన్న పోలీసు ఉద్యోగుల సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో ఉద్యోగ వర్గాలు ప్రభుత్వ అనుకూలంగా మారే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి.

# రాష్ట్రంలో కాంగ్రెస్ 'దోచుకో-దాచుకో' పథకం

బీజేపీలు తోడుదొంగల్లా మారి ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని కేటీఆర్ ఆరోపించారు. "సింగరేణిలో వేల కోట్ల రూపాయల దోపిడీ జరుగుతున్నా, 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఉలుకూపలుకూ లేకుండా మౌనంగా ఉంది. దీనిపై సీబీఐ విచారణ జరపాలని కోరినా పట్టించుకోవడం లేదు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని విమర్శించారు.హోంమంత్రి అమిత్ షా తెలంగాణ కాంగ్రెస్ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. కానీ, ఇప్పటివరకు ఆ ఆరోపణలపై ఎందుకు విచారణకు ఆదేశించలేదు? దీన్నిబట్టి కాంగ్రెస్, బీజేపీలు చీకటి దోస్తులని, ఒకరి అవినీతిని మరొకరు కాపాడుకుంటున్నారని స్పష్టమవుతోంది," అని కేటీఆర్ విమర్శించారు. సింగరేణిలో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి అరాచకాలకు పాల్పడుతున్నారని, 'సైట్ విజిటేషన్ సర్టిఫికేట్' అనే కొత్త విధానంతో కాంట్రాక్టర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వేల కోట్ల కుంభకోణంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన వారసత్వ ఉద్యోగాలపై విచారణ జరిపిస్తామని బెదిరించడం కాదని, సృజన్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, అవినీతిని ఆపకపోతే ప్రతి బొగ్గు గనిపైనా అగ్గిపుట్టిస్తామని హెచ్చరించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ 14 స్థానాలు గెలిచినా, మంత్రి వివేక్ ఓటమిని తట్టుకోలేక కౌన్సిలర్లను వేధించారని కేటీఆర్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని, పోలీసులతో భయానక వాతావరణం సృష్టించారని ఆరోపించారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా లొంగని తమ పార్టీ కౌన్సిలర్లను అభినందించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కేసీఆర్ చెప్పినట్లుగానే కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో తెలంగాణపై భస్మాసుర హస్తం పెట్టిందని కేటీఆర్ అన్నారు. సింగరేణి కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని, రానున్న యూనియన్ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# నీటిని పొదుపుగా వాడుకోవాలి

శ్రద్ధ వహించాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వేసవిలో నీటి సరఫరా, ట్యాంకర్ మేనేజ్‌మెంట్‌పై జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్, ఇతర అధికారులతో ఎండీ అశోక్ రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో నీటి లభ్యత, ట్యాంకర్ బుకింగ్స్, డెలివరీ సమయాలను ఆయన నిశితంగా పరిశీలించారు. గత ఏడాదితో పోలిస్తే కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ల డిమాండ్ విపరీతంగా పెరగడంపై అధికారులను అప్రమత్తం చేశారు.నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ల కోసం బుకింగ్స్ భారీగా నమోదవుతున్నాయని అధికారులు ఎండీ దృష్టికి తీసుకొచ్చారు. మణికొండ, బంజా రాహిల్స్, డొయెన్స్, హఫీజ్ పేట్, నేతాజీ పార్క్ ఫిల్లింగ్ స్టేషన్లలో బుకింగ్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాంతాల్లో పెండెన్సీని తగ్గించడానికి రాబోయే రెండు రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. అవసరమైతే డిమాండ్ తక్కువ ఉన్న ప్రాంతాల నుంచి ట్యాంకర్లను ఇక్కడికి మళ్లించాలని సూచించారు. రాత్రి సమయాల్లో నీటి సరఫరా చేయడం వల్ల ఫలితం కనిపిస్తోందని, నైట్ షిఫ్ట్‌లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలని ఎండీ నిర్ణయించారు. కమర్షియల్ వినియోగదారులకు కూడా రాత్రి వేళల్లోనే సరఫరా చేయాలని ఆదేశించారు. దీనివల్ల సాధారణ వినియోగదారులకు 12 గంటల్లోపే ట్యాంకర్ డెలివరీ చేసే అవకాశం ఉంటుందన్నారు.ఈ ఏడాది మార్చి నెలలో రికార్డు స్థాయిలో 2,24,421 ట్యాంకర్ ట్రిప్పులను డెలివరీ చేసినట్లు తెలిపారు. ఈ ఏప్రిల్ నెలలో 12వ తేదీ నాటికే 95,454 ట్రిప్పులు సరఫరా చేసినట్లు అధికారులు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున.. ప్రతి కుటుంబం కనీసం 20 శాతం వరకు నీటిని ఆదా చేయాలని ఎండీ అశోక్ రెడ్డి కోరారు. చిన్న చిన్న అలవాట్లను మార్చుకోవడం ద్వారా పెద్ద మొత్తంలో నీటిని పొదుపు చేయవచ్చునని చెప్పారు. వృథా చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జలమండలి ఈడీలు, డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌గా మారనున్న బీఆర్ఎస్.?

పొత్తులతో కలిసి రాదని, కుదరదని పేర్కొన్నారు.2027 నుంచి తాను పాదయాత్ర ప్రారంభిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తానని ప్రకటించారు. ఇక పార్టీ పేరు మార్పుపై వస్తున్న వార్తలపై కేటీఆర్ స్పందించారు. బీఆర్ఎస్‌ను తిరిగి టీఆర్ఎస్‌గా మార్చాలనేది ప్రజల నుంచి వస్తున్న బలమైన కోరిక అని ఆయన అంగీకారం తెలిపారు. అయితే పార్టీలో నిర్ణయాలన్నీ కేసీఆర్ నాయకత్వంలోనే జరుగుతాయని అన్నారు. ఆయన ఏది చెబితే అదే ఫైనల్ అని కేటీఆర్ స్పష్టం చేశారు.ఇక డీలిమిటేషన్ తో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు 179 కు అలాగే పార్లమెంట్ స్థానాలు 28 కు పెరుగుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇక రాజకీయాల్లో డబ్బు ప్రాధాన్యత విపరీతంగా పెరిగిందని మేధావులు అనుకున్నవాళ్లు ఇప్పుడు మాట్లాడటం లేదని అన్నారు. నలుగురు సీఎంలు చరిత్రలో నిలిచిపోయేలా పాలించారని వారే ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి లో సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మాట్లాడారు. అన్ని పథకాల్లో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు.

# డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా తెలంగాణ

విపత్తుగా మారుతున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల వ్యసనం నుంచి ప్రజలను కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా 35 రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లోనూ ఏకకాలంలో వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సహకారంతో ఈ కేంద్రాల్లో మల్టీ-డ్రగ్ టెస్ట్ కిట్‌లను సరఫరా చేశారు. ఈ కిట్‌ల ద్వారా గంజాయి, ఓపియాయిడ్స్, కొకైన్, యాంఫెటమైన్స్ వంటి దాదాపు 12 రకాల మాదకద్రవ్యాలను మూత్ర పరీక్ష ద్వారా కేవలం నిమిషాల్లోనే గుర్తించవచ్చు. గాంధీ ఆసుపత్రి సైకియాట్రీ హెచ్‌వోడీ డాక్టర్ కె. అనుపమ తెలిపిన వివరాల ప్రకారం కిట్‌లో ఎరుపు గీత కనిపించకపోతే సదరు వ్యక్తి డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారిస్తారు. అయితే ఇవి కేవలం ప్రాథమిక పరీక్షలు మాత్రమే. అవసరమైతే మరిన్ని లోతైన క్లినికల్ పరీక్షలు నిర్వహిస్తారు. గత రెండు రోజుల్లో 90 మందికి పరీక్షలు చేయగా సుమారు 40 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

### అత్యవసర చికిత్స విభాగం

తీవ్రమైన వ్యసనానికి గురైన వారు లేదా మత్తు పదార్థాలు అందక శారీరకంగా ఇబ్బంది పడే వారి కోసం సబ్‌స్టెన్స్ ఇంటాక్సికేషన్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఇది ఐసీయూ తరహాలోనే పనిచేస్తుంది. డ్రగ్స్ మానేయడం వల్ల వచ్చే ఫిట్స్, స్పృహ కోల్పోవడం వంటి పరిస్థితుల్లో రోగులను ఇక్కడ చేర్చుకుని నిరంతర పర్యవేక్షణలో చికిత్స అందిస్తారు. పోలీసులు తీసుకొచ్చే నిందితుల విషయంలో ప్రభుత్వం పక్కాగా నిబంధనలు అమలు చేస్తోంది. నిందితులను పరీక్షల కోసం ఫారమ్ ఏ తో తీసుకొస్తారు. ఫలితాలను ఫారమ్ బి లో నమోదు చేస్తారు. నిందితుడు చికిత్సకు అంగీకరిస్తే ఫారమ్ సీ ద్వారా అడ్మిషన్ ప్రక్రియ చేపడతారు.

చికిత్స తర్వాత రోగులను డ్రగ్ అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్స్‌కు పంపిస్తారు. ఇక్కడ ఆరు వారాల పాటు నిపుణుల పర్యవేక్షణలో కౌన్సెలింగ్, ఫ్యామిలీ థెరపీ, నార్కోటిక్స్ అనానిమస్ వంటి గ్రూప్ సెషన్లు నిర్వహిస్తారు. వ్యసనం అనేది ఒక వ్యాధి అని దానిని చికిత్స ద్వారా నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది యువత తిరిగి సాధారణ జీవితం గడిపే అవకాశం కలుగుతుందని అంటున్నారు.

# ముగిసిన 'స్వర' ప్రస్థానం

మంగేష్కర్‌తో కలిసి భారతీయ సంగీతానికి రెండు కళ్లుగా నిలిచారు. 1943లో తొలి పాటను రికార్డ్ చేసిన ఆమె, దాదాపు 8 దశాబ్దాల పాటు వేల సంఖ్యలో పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. ఆశా భోస్లే ప్రత్యేకత ఏమిటంటే ఆమె గొంతులో ఉన్న వశీకరణ శక్తి. ఆమె కేవలం మెలోడీ పాటలకే పరిమితం కాలేదు. ఒకవైపు క్లబ్ సాంగ్స్, క్యాబరే నంబర్లతో కుర్రకారును ఉర్రూతలూగిస్తూనే, మరోవైపు 'ఉమ్రావ్ జాన్' వంటి సినిమాల్లో అత్యంత కఠినమైన గజల్స్‌ను పాడుతూ తనలోని శాస్త్రీయ సంగీత పటిమను చాటారు. ఆమె ఏడుసార్లు ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నేపథ్య గాయని అవార్డును గెలుచుకున్నారు. 'దిల్ చీజ్ క్యా హై', 'మేరా కుచ్ సామాన్' వంటి ఆణిముత్యాల్లాంటి పాటలకు రెండు జాతీయ అవార్డులను కైవసం చేసుకున్నారు. ఆశా భోస్లే ఎప్పుడూ తనను తాను నిత్య విద్యార్థిగా భావించేవారు. "నేను పాటలు వినాల్సి వస్తే భీమ్‌సేన్ జోషి వంటి దిగ్గజాల పాటలు వింటాను. వాటి ద్వారా నా గాన సామర్థ్యాన్ని మెరుగుపరుచుకుంటూ సాధన చేస్తాను" అని ఆమె గతంలో ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. నేటి తరం గాయకుల్లో సునీధి చౌహాన్, రాహత్ ఫతే అలీ ఖాన్ వంటి వారి పాటలు బాగుంటాయని ప్రశంసించేవారు. శనివారం రాత్రి ఆమెను ఐసీయూలో చేర్చిన సమయంలో ఆమె మనవరాలు జానై భోంస్లే స్పందిస్తూ ఆమె కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేసినా విధి మరోలా తలచింది. ఆదివారం మధ్యాహ్నం ఆశా భోస్లే తుది శ్వాస విడవడంతో భారతీయ సంగీతంలో ఒక సువర్ణ అధ్యాయం ముగిసింది. ఆమె అంత్యక్రియలు సోమవారం నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆమె పాడిన వేలాది పాటలు సంగీత ప్రియుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

సెకండియర్‌లో 70.58 శాతం మంది స్టూడెంట్స్ పాస్ అయ్యారు. ఇందులో బాలికలు 74.4 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలురు 57.69 శాతం మంది పాస్ అయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు 3,23,807 మంది విద్యార్థులు పాస్ కాగా ఇంటర్ సెకండియర్‌లో 5,07,494 లక్షల మంది పరీక్షలు రాయగా 3,58,490 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. హైదరాబాద్ నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయంలో పబ్లిక్ అఫైర్స్ ప్రభుత్వ సలహాదారు కె. కేశవ రావు, విద్యా శాఖ సెక్రటరీ, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వైస్ ఛైర్‌పర్సన్, ఐఏఎస్ యోగిత రాణా ఈ ఫలితాలను విడుదల చేశారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు తెలంగాణలో ఇంటర్ పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,495 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించగా రికార్డు స్థాయిలో మొత్తం 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఆ తర్వాత మార్చి 15వ తేదీ నుంచి 20 కేంద్రాల్లో పరీక్ష పత్రాల మూల్యాంకనం మొదలై ఏప్రిల్ 1వ తేదీ నాటికి పూర్తి చేశారు. ఏప్రిల్ 8వ తేదీ వరకు ఫలితాలకు సంబంధించిన అన్ని పనులను ముగించిన ఇంటర్ బోర్డు అధికారులు రికార్డు స్థాయి వేగంతో రిజల్ట్స్ విడుదలకు చర్యలు చేపట్టారు. ఇక 2026లో 9,97,075 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయగా అందులో మొదటి సంవత్సరం వారు 4,89,126 మంది, రెండో సంవత్సరం వారు 5,07,949 మంది ఉన్నారని ఇంటర్ బోర్డు లెక్కలు చెబుతున్నాయి.

### వెబ్‌సైట్లు, వాట్సాప్‌లోనూ ఫలితాలు

విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా తెలుసుకునేందుకు ఇంటర్ బోర్డు పలు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. అధికారిక వెబ్‌సైట్లలో తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది ప్రత్యేకంగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే సౌకర్యాన్ని కల్పించారు. -8096958096- నంబర్‌కు వాట్సాప్‌లో 'హాయ్' అని మెసేజ్ పంపి, సూచనలను అనుసరించి హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేస్తే వెంటనే ఫలితాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అక్కడే మార్కుల షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే వీలుంది.

### మే నెలలో సప్లిమెంటరీ పరీక్షలు

వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నారు. వీటి ఫలితాలను కూడా అదే నెల చివరికల్లా ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

# దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్

ఈ క్వాంటం కంప్యూటర్లను జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా, ఒక గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పేర్కొన్నారు. "భారత్‌లో తయారై, భారతీయులకు అందుబాటులో ఉంటూ, ప్రపంచానికి సేవలు అందించడమే" తమ ధ్యేయమని ఆయన వివరించారు. ఈ పరిణామంతో దేశ క్వాంటం భవిష్యత్తుకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తుందని, భవిష్యత్ టెక్నాలజీ అమరావతి నుంచే మొదలవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణతో క్వాంటం కంప్యూటింగ్ రంగంలో ఏపీ కీలక పాత్ర పోషించనుంది.

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంక్ లు సాధించిన వ్యాలివోక్ కళాశాల




నాచారం(ప్రశ్న న్యూస్) హైదరాబాద్ హబ్సిగూడ లోని వ్యాలివోక్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థి సిద్ధాంత 470 మార్కులకుగాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. మొదటి సంవత్సరం బైపిసి పద్మ శ్రేణి 440గాను 438 మార్కులు సాధించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాలలో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్లు వంశీధర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, పూర్ణ లు మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాల తరహాలో చక్కని బోధన చేయడం వల్లనే ఈ ఫలితాలు రావడం జరిగిందన్నారు. ఐఐటీ, నీట్ తరహా పరీక్షలు రాయడానికి అన్ని విధాల విద్యార్థులను సంసిద్ధులను చేయనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులందరినీ అధ్యాపక బృందం సన్మానించి అభినందించారు.

# టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డకు భారీ ఊరట...

## - విదేశాలకు వెళ్లేందుకు కోర్టు గ్రీన్ సిగ్నల్



గత ప్రభుత్వ హయాంలో ఎదురైన కేసులు తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా ఈ కేసుల కారణంగా ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తన అమెరికా పర్యటనకు తీవ్ర ఆటంకాలను ఎదుర్కొన్నారు. అయితే, సుదీర్ఘ నిరీక్షణ అనంతరం పలు కఠినమైన షరతులతో ఆయన విదేశీ పర్యటనకు మచిలీపట్నం ఎస్సీ, ఎస్టీ జిల్లా కోర్టు అనుమతి మంజూరు చేసింది. దీంతో ఆయనకు ఊరట లభించినట్లయింది. గత రెండేళ్లుగా అమెరికాలో ఉన్న తన వ్యాపార కార్యకలాపాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు యార్లగడ్డ వెంకట్రావు ప్రయత్నిస్తున్నారు. అయితే, గత ప్రభుత్వ కేసులను కారణంగా చూపుతూ న్యాయస్థానాలు ఆయన విదేశీ పర్యటనకు అనుమతులు నిరాకరిస్తూ వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయన మరోసారి కోర్టును ఆశ్రయించగా, ఈసారి సానుకూల స్పందన లభించింది. అయితే, న్యాయస్థానం పర్యటనకు అనుమతి ఇస్తూనే పలు కఠినమైన నిబంధనలను విధించింది. ఈ నిబంధనలన్నీ పక్కాగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.కోర్టు విధించిన షరతుల ప్రకారం.. యార్లగడ్డ తరఫున నలుగురు వ్యక్తులు పూచీకత్తు సమర్పించాలి. అమెరికా పర్యటనకు బయలుదేరే ముందు, అక్కడ ఏ ప్రాంతంలో, ఏ చిరునామాలో ఉంటారనే పూర్తి వివరాలను లిఖితపూర్వకంగా కోర్టుకు తప్పనిసరిగా అందించాలి. ఇక్కడి నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి వచ్చేవరకు తన సెల్ ఫోన్‌ను ఎల్లప్పుడూ ఆన్‌లోనే ఉంచుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ 2026 జులై 15 తేదీలోపు తిరిగి భారతదేశానికి రావాలి. కోర్టు అనుమతుల పొడిగింపునకు ఎలాంటి ప్రయత్నం చేయకూడదని, అనుమతిలోని షరతులను ఉల్లంఘించరాదని న్యాయస్థానం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది.దేశానికి తిరిగి వచ్చిన వారం రోజుల్లోపు కచ్చితంగా కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశిస్తూ అమెరికా పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. న్యాయస్థానం నుంచి అనుమతులు లభించడంతో, ఈ నెలాఖరులో అమెరికాకు వెళ్లేందుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# జూరాల 51వ గేటు వద్ద బైక్.. యువకుడి కోసం గాలింపు చర్యలు



జోగులాంబ గద్వాల జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జూరాల జలాశయంలో దూకి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న ధరూర్ ఎస్ఐ నందీకర్ ఆధ్వర్యంలో రెస్క్యూ టీంతో జలాశయంలో గాలింపులు కొనసాగిస్తున్నారు.ఎస్ఐ నందీకర్ తెలిపిన వివరాల ప్రకారం.. జడ్చర్లకు చెందిన చాణక్య(26) హెటిరో ఫార్మాలో పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం జూరాల ప్రాజెక్టు 51వ గేటు వద్ద బ్యాక్ వాటర్‌లోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. 51వ గేటు వద్ద మృతుడి బైక్‌ను గుర్తించినట్లు చెప్పారు. ఆదివారం ధరూర్ ఎస్ఐ నందీకర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక శాఖ సిబ్బంది, స్థానిక జాలర్ల సాయంతో జూరాల ప్రాజెక్టులో గాలింపు చర్యలు చేపట్టారు. చాణక్య ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# డెంటల్ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య..

## ప్రొఫెసర్ల వేధింపులు కారణమని కుటుంబం ఆరోపణ



తిరువనంతపురం: డెంటల్ కాలేజీ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాలేజీ బిల్డింగ్ పైనుంచి దూకి చనిపోయాడు. అతడి రంగు, కులం పేరుతో అధ్యాపకులు వేధించినట్లు విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపించారు. [illegible] కేరళలోని కన్నూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తిరువనంతపురం జిల్లా ఉజమలక్కల్‌కు చెందిన 22 ఏళ్ల నితిన్ రాజ్, కన్నూర్ డెంటల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఏప్రిల్ 10న మధ్యాహ్నం వేళ కాలేజీ బిల్డింగ్‌పై నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, ఆత్మహత్యకు ముందు రాజ్ తన స్నేహితులకు ఆడియో మెసేజ్ పంపాడు. అధ్యాపకులు తనను వేధిస్తున్నారని, శారీరకంగా దాడి చేస్తామని, పరీక్షల్లో మార్కులు తగ్గిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించాడు. అలాగే అతడి నల్ల రంగు, పేద కుటుంబం నేపథ్యంపై ప్రొఫెసర్లు మానసికంగా, మాటలతో వేధించినట్లు రాజ్ కుటుంబం ఆరోపించింది.ఒకసారి రాజ్‌ను స్టాఫ్ రూమ్‌కు పిలిచి తీవ్రంగా వేధించారని, ఒక అధ్యాపకుడు తరగతి గదిలో ఇతర విద్యార్థుల ముందు రాజ్‌ను 'స్లమ్ డాగ్' అని పిలిచినట్లు సోదరి వాపోయింది. కాలేజీ ప్రిన్సిపాల్‌కు రాజ్ ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తండ్రి ఆరోపించాడు. వేధించిన అధ్యాపకులపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, తన కుమారుడి మరణంపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందని ఆశిస్తున్నట్లు మీడియాతో అన్నారు.మరోవైపు రాజ్ ఆత్మహత్య ఘటనపై డెంటల్ కాలేజీ యాజమాన్యం అంతర్గత విచారణ ప్రారంభించింది. డెంటల్ అనాటమీ విభాగాధిపతి ఎంకే రామ్, అసోసియేట్ ప్రొఫెసర్ కేటీ సంగీత నంబియార్‌లను శనివారం సస్పెండ్ చేసింది. పోలీస్ విచారణకు సహకరిస్తామని పేర్కొంది. కాగా, కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కూడా ఈ సంఘటనపై స్పందించింది. డెంటల్ విద్యార్థి మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి, వారంలోగా నివేదిక సమర్పించాలని పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది.

# క్లినిక్ షట్టర్‌లో ఇరుక్కుపోయిన దొంగ..



లక్నో: ఒక క్లినిక్‌లో చోరీ కోసం దొంగ ప్రయత్నించాడు. రోలింగ్ షట్టర్, గోడ మధ్య ఉన్న ఖాళీలో అతడు ఇరుక్కుపోయాడు. షట్టర్ పైనుంచి వేలాడుతున్న ఆ వ్యక్తిని స్థానికులు గమనించారు. చివరకు ఫైర్ సిబ్బంది అతడ్ని రక్షించి పోలీసులకు అప్పగించారు. (ఝఅవట ౯బఎఎ అఅ ఞాష్ట్రబ్వతీ) ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం అర్ధరాత్రి వేళ ఒక యువకుడు దొంగతనం కోసం క్లినిక్ పైకప్పు మీదుగా లోపలకు ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. కాగా, కిందకు దిగుతున్నప్పుడు షట్టర్, గోడ మధ్య ఉన్న గ్యాప్‌లో ఆ వ్యక్తి ఇరుక్కుపోయాడు. అతడి మెడ అక్కడ చిక్కుకుపోవడంతో వేలాడుతూ రాత్రంతా అక్కడ ఉండిపోయాడు. ఆదివారం ఉదయం స్థానికులు అతడ్ని గమనించారు. పోలీసులు, అగ్నిమాపక విభాగానికి సమాచారం ఇచ్చారు. మరోవైపు ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. స్థానికుల సహాయంతో ఆ వ్యక్తిని రక్షించారు. అభిషేక్‌గా గుర్తించిన అతడ్ని పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అయితే ఆ దొంగను రెస్క్యూ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు చేశారు.

# మాకు చెప్పులు అక్కర్లేదు.. ఆధారాలతోనే కొడతాం..

### - మంత్రి సీతక్కకు వై.సతీశ్‌రెడ్డి కౌంటర్



మంత్రి సీతక్కపై రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీశ్ రెడ్డి మండిపడ్డారు. ఆమె తీరు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నతీరుగానే ఉందని విమర్శించారు. అంగన్‌వాడీల సెల్‌ఫోన్‌ల వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి గారూ దీనికి సిద్ధమేనా అని సవాలు విసిరారు. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తే.. చెప్పు తెగుతుందని మంత్రి సీతక్క ఇచ్చిన వార్నింగ్‌పైనా సతీశ్ రెడ్డి కౌంటర్లు విసిరారు. మేం ఆధారాలతోనే కొడతాం.. మాకు చెప్పులు అవసరం లేదని స్పష్టం చేశారు. మంత్రి హోదాలో ఉండి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదని హితవుపలికారు. అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోళ్లలో కుంభకోణం జరిగిందని పునరుద్ఘాటించారు. అంగన్‌వాడీ టీచర్లకు 5జీ ఫోన్లు ఇవ్వాలని కేంద్రం చెబితే.. 4జీ ఫోన్లు ఎందుకు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోళ్లలో నూటికి నూరు శాతం స్కామ్ జరిగిందని అన్నారు. కుంభకోణాన్ని బీఆర్ఎస్ పార్టీ బయటపెట్టే సరికి సీతక్క ఫ్రస్ట్రేషన్‌లో ఊగిపోతున్నారని అన్నారు. దమ్ముంటే దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని విమర్శించారు.

## 167 మంది పిల్లలను పని కోసం

# రైలులో తరలింపు: రక్షించిన పోలీసులు



**భోపాల్:** సుమారు 167 మంది పిల్లలను పని కోసం రైలులో తరలిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఆ రైలును తనిఖీ చేశారు. వందలాది మంది బాలురను రక్షించారు. బాలల సంరక్షణ అధికారులకు వారిని అప్పగించారు. బీహార్‌లోని అరేరియా ప్రాంతం నుంచి మహారాష్ట్రలోని లాతూర్‌కు పనుల కోసం వందలాది మంది పిల్లలను పాట్నా-పూర్ణ ఎక్స్‌ప్రెస్ రైలులో అక్రమంగా తరలిస్తున్నట్లు పిల్లల సంక్షేమ కమిటీ సమాచారం ఇచ్చింది. దీంతో రైల్వే, ప్రభుత్వ పోలీసులు అప్రమత్తమయ్యారు. కాగా, ఆదివారం తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌లోని కట్నీ రైల్వే స్టేషన్‌కు ఆ రైలు చేరుకున్నది. దీంతో ఐదో నంబర్ ఫ్లాట్‌ఫామ్‌పై వేచి ఉన్న ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు ఆ రైలును తనిఖీ చేశారు. ఆరు నుంచి 13 ఏళ్ల వయస్సున్న 167 మంది బాలురను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. సరైన టిక్కెట్లు, పత్రాలు లేకపోవంతో ఆ పిల్లలను తీసుకెళ్తున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మరోవైపు రైలు నుంచి రక్షించిన 167 మంది బాలుర వయస్సు, గుర్తింపు, ప్రయాణం గురించి పోలీసులు తెలుసుకున్నారు. బాలల సంరక్షణ అధికారులకు వారిని అప్పగించారు. దీంతో కొంత మంది పిల్లలను కట్నీ, మరికొందరిని జబల్‌పూర్‌లోని బాలల సంరక్షణ కేంద్రాలకు తరలించారు. వారి తల్లిదండ్రులను సంప్రదించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. అలాగే రక్షించిన పిల్లలకు కౌన్సెలింగ్ కూడా ఇస్తున్నారు.

## దిక్కుతోచని స్థితిలో

# ఐలాపూర్ హైడ్రా కూల్చివేత బాధితులు..



సీఎం రేవంత్ సర్కార్ హయాంలో హైడ్రా అధికారులు బుల్డోజర్లతో పేదల ఇండ్లను నేల మట్టం చేస్తూ నిలువ నీడ లేకుండా చేస్తున్నారు. కనీసం సమాచారం ఇవ్వకుండా మానవత్వాన్ని మరిచిపోయి ఇళ్లలో నుంచి కట్టుబట్టలతో బయటకు పంపిస్తూ దౌర్జన్యానిక పాల్పడుతున్నారు.
హైడ్రా అధికారుల దాడులతో బాధితులు రోడ్డున పడి బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్డు పక్కనే దిగాలుగా కూర్చున్న దృశ్యాలు అందరినీ కలిచివేస్తున్నాయి. చిన్న చిన్న పిల్లలున్నరు.. ఈ పిల్లలను తీసుకొని ఎక్కడికి పోవాలే అంటూ బాధిత మహిళలు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.

# ఘనంగా 199వ జయంతి వేడుకలు నిర్వహించిన టిటిడి

### - విద్యా జ్యోతి వెలిగించిన మహాత్మా జ్యోతిబా పూలే : టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

### - మహిళల గౌరవానికి బాల్యం నుంచే విలువల బోధన అవసరం : జిల్లా అదనపు న్యాయమూర్తి జి.అర్చన




తిరుపతి (ప్రశ్న న్యూస్ ) మానవ సమాజాన్ని సంస్కరణల వైపు నడిపించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం టిటిడి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ పురోగతికి సామాజిక సంస్కరణలు అవసరమని గ్రహించిన జ్యోతిబా పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్య, జ్ఞానం, ఆత్మవిశ్వాసం, స్వయం నియంత్రణ వంటి విలువలను పెంపొందించే దిశగా కృషి చేశారని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి విద్యనే ప్రధాన మార్గంగా భావించి, తన సతీమణి నుంచే విద్యా ప్రబోధాన్ని ప్రారంభించారని వివరించారు. ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధి ఉంటే వైరుధ్యాలు తగ్గుతాయని ఆయన చైతన్యం కల్పించారన్నారు. "గులాం గిరి" వంటి రచనల ద్వారా సామాజిక స్వేచ్ఛకు బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. మహిళల్లో విద్యా చైతన్యం పెంపొందించడంలో ఆయన కృషి విశేషమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన అదనపు జిల్లా జడ్జి జి. అర్చన మాట్లాడుతూ, విద్యా జ్యోతి వెలిగించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో మహిళల పట్ల గౌరవ భావం పెంపొందించడానికి బాల్యం నుంచే సరైన విలువలను బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఏపీ సచివాలయ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు కె.వి. కృష్ణయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వివక్షను తొలగించడానికి విద్యే ప్రధాన మార్గమని, ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మహతి కళాక్షేత్రంలో శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. టిటిడి ఉద్యోగులు జ్యోతిబా పూలే జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా 60 మంది ఉద్యోగులను మహాత్మా జ్యోతిబా పూలే అవార్డులతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో (సంక్షేమం) ఏ. ఆనందరాజు, డా. ఎన్. భీమన్న, మెడికల్ ఆఫీసర్ కుసుమ కుమారి తదితరులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడరన్ లుక్, మైండ్ బ్లోయింగ్ టేస్ట్..

# సేరెన్ కేఫ్‌కు సూపర్ రెస్పాన్స్







హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ముషీరాబాద్ నియోజకవర్గం, రాంనగర్ డివిజన్, బాగ్ లింగంపల్లి ప్రాంతం మరో ఆకర్షణీయ వేదికను సొంతం చేసుకుంది. ఆధునిక హంగులతో, ప్రత్యేకమైన ఇంటీరియర్ డిజైన్‌తో రూపొందించిన 'సేరెన్ కేఫ్'ను మాజీ మంత్రి టీ. హరీష్ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో అట్టహాసంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రవి చారి సహా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు. కేఫ్‌లో ఏర్పాటు చేసిన మ్యూజిక్, లైటింగ్ సిస్టమ్ సందర్శకులను మొదటి చూపులోనే ఆకట్టుకునేలా ఉండగా, ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఇంటీరియర్స్ కేఫ్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. దాసరి రవిప్రసాద్ గారాలపట్టి దాసరి షాలిని అభిరుచికి అనుగుణంగా రూపొందించిన ఈ డిజైన్ అందరినీ మంత్ర ముగ్ధులను చేస్తోంది. ఇక్కడ లభించే చాయ్, బన్ మస్కా వంటి రుచికరమైన ఐటమ్స్ యువతను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా కాలేజ్ విద్యార్థులు, ఫాస్ట్-మూవింగ్ కస్టమర్లతో కేఫ్ ఎప్పుడూ సందడిగా మారుతూ ఉండటం, ప్రారంభ దశలోనే విజయ సంకేతాలను ఇస్తోంది. ఆదివారం తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి స్వయంగా కేఫ్‌ను సందర్శించి, అక్కడి వాతావరణాన్ని ఆస్వాదించారు. కేఫ్‌లో ప్రత్యేకంగా అందించిన చాయ్‌ను రుచి చూసిన ఆయన, "ఇక్కడి చాయ్ టేస్ట్ నిజంగా మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. మోడరన్ అంబియన్స్‌తో పాటు సాంప్రదాయ రుచి కలయిక చాలా అరుదుగా కనిపిస్తుంది. యువతకు ఇది ఒక బెస్ట్ హ్యాంగౌట్ ప్లేస్ అవుతుంది" అంటూ ప్రశంసించారు. ఆయన సందర్శన కేఫ్‌కు మరింత గుర్తింపు తెచ్చింది. బాగ్ లింగంపల్లి ప్రాంతంలో ఇలాంటి మోడరన్ కేఫ్ లేకపోవడం 'సేరెన్ కేఫ్'కు అదనపు ప్లస్ పాయింట్‌గా మారింది. వినూత్న ఆలోచనతో ముందుకొచ్చిన యజమానులు స్థానికంగా మంచి స్పందనను అందుకుంటున్నారు. భవిష్యత్తులో 'సేరెన్ కేఫ్' లాభాల బాటలో ముందుకు సాగుతూ, రాష్ట్రవ్యాప్తంగా తన బ్రాంచ్‌లను విస్తరించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. ఆధునికత, రుచి, వాతావరణం - ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ 'సేరెన్ కేఫ్' నగర కేఫ్ కల్చర్‌లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించనుందని విశ్వాసం వ్యక్తమవుతోంది.

## రాజ్యసభ వేదికపై సమాఖ్య స్ఫూర్తిని

# గర్జించిన శివంత్ రెడ్డి





న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ 9, 10 తేదీలలో నిర్వహించిన సంసద్ 2026, యువత పార్లిమెంట్ కార్యక్రమంలో తెలంగాణకు గర్వకారణంగా నిలిచారు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ శివంత్ రెడ్డి. వివిధ రాష్ట్రాల నుండి ఎంపికైన యువ ప్రతినిధులతో కలిసి రాజ్యసభ వేదికపై వేం నరేందర్ రెడ్డి పాత్రలో, "సమాఖ్య స్ఫూర్తి, రాష్ట్రాల హక్కులు" అనే అంశంపై శివంత్ రెడ్డి తన వాదనలను బలంగా వినిపించారు. తన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలపై కఠినంగా స్పందిస్తూ, ముఖ్యంగా మూడు అంశాలను ప్రస్తావించారు, ఆర్థిక వివక్ష: రాష్ట్రాలకు దక్కాల్సిన 41% పన్ను వాటాను తగ్గించే విధంగా కేంద్రం విధిస్తున్న సెస్సులు, సర్ఛార్జ్‌లు రాష్ట్రాల ఆర్థిక స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. శాసన అధికారాలు: ఉమ్మడి జాబితా అంశాలపై రాష్ట్రాల అనుమతి లేకుండా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ, రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ పునఃసమీక్ష అవసరాన్ని పేర్కొన్నారు.
గవర్నర్ వ్యవస్థ: రాష్ట్ర ప్రభుత్వాల పనితీరులో జోక్యం చేసుకుంటున్న గవర్నర్ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతూ, సర్కారియా కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.
కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, శివంత్ రెడ్డి నిర్మాణాత్మక పరిష్కారాలను కూడా ప్రతిపాదించారు. 'నవ సమాఖ్య ఒప్పందం' ద్వారా ఒక కొత్త ఫెడరల్ కౌన్సిల్ ఏర్పాటు, దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక న్యాయం, అలాగే డిజిటల్ ఫెడరలిజం ద్వారా డేటా హక్కుల్లో రాష్ట్రాల పాత్రను స్పష్టం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శివంత్ రెడ్డి మాట్లాడుతూ, "యువత కేవలం ఓటర్లుగానే కాకుండా, పాలసీలు రూపొందించే స్థాయికి ఎదగాలి. బలమైన రాష్ట్రాలే బలమైన దేశానికి పునాది" అని పేర్కొన్నారు. శివంత్ రెడ్డి చేసిన ఈ ప్రసంగం సభలోని సభ్యులందరి ప్రశంసలు అందుకొని, తెలంగాణ గళాన్ని జాతీయ వేదికపై బలంగా వినిపించింది.


# కార్ఖనలో చలివేంద్రం ప్రారంభం:రాజేష్ యాదవ్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ప్రధాన రహదారులు మధ్యాహ్నం సమయంలో ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కూలి నాలి చేసుకునే కార్మికులు ఎండ తీవ్రతకు అనారోగ్యానికి గురి అవుతున్నారు.ప్రస్తుతం పలు జిల్లాల్లో "40"డిగ్రీలు దాటిన ఎండ తీవ్రత, వయోవృద్ధులు ఘరిమీని తట్టుకోలేకపోతున్నారు. ధనికులు పెద్దల కోసం ఏసీ లు ఏర్పాటు చేసి వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహిస్తున్నారు.నిరు పేదలైతే యూట్యూబ్ లో వస్తున్న చిట్కాలు ఫాలో అవుతున్నారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే తనయుడు "ముకుల్" శ్రీ గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ పరిధిలో పలు కూడళ్లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారు ఈ యువ నాయకుడు.మరో విషయం ఏమిటంటే ఈయనను ఆదర్శంగా తీసుకుని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా తన వంతు బాధ్యతగా మంచి నీటి కేంద్రాలను ఏర్పాటు చేస్తూ ముఖ్య అతిథిగా నిన్న రాజీవ్ రహదారి పై కర్ఖనా పోలీస్ స్టేషన్ ముందు ఉన్న బస్ స్టాప్ పక్కన ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టి పిసిసి సెక్రటరీ రాజేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం అన్నారు.ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో మండుతున్న ఎండలకు ప్రజలు అల్లాడి పోతున్నారు. ఊడత భక్తితో చలివేంద్రాలు ఏర్పాటు చేసి మానవ సేవకు దగ్గర అవుతున్నట్లు రాజేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, బల్వంత్ రెడ్డి డిసిసి అధ్యక్షుడు, శివరాత్రి వినోద్, బాలంరాయ్ వినోద్, దర్గ రవి, ఆదిత్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మడ్ఫోర్డ్ షన్ముక్, అన్ననగర్ మురళీ, లయన్ వెంకట్, గిరి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# 5కె రన్‌లో పాల్గొన్న నాయకులు

## - ప్రజా సమస్యలపై పరుగు



గజ్వేల్(ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో గజ్వేల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "గజ్వేల్ ప్రోమో 5కె రన్" కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ రన్‌లో యువకులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, రాజకీయ, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అంక్షారెడ్డి మరియు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పరుగులో పాల్గొంటూనే, వారు ప్రజా సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా విద్యుత్ సంస్థలో సమ్మె చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు, గజ్వేల్ ప్రాంతంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అంక్షారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అంక్షారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ విషయాలను బండ్ల స్వామి విలేకరులతో వెల్లడించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**- వైద్య శిబిరంలో పాల్గొన్న రాజకీయ నాయకులు గ్రామస్తులు**

**- ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభించిన**



**జిల్లా డీసీసీ కార్యదర్శి బక్కని నర్సింగ్ రావ్**

కీసర(ప్రశ్న న్యూస్)చీరాల గ్రామంలో ఆదివారం నాడు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం వద్ద ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి కార్యదర్శి బక్కని నర్సింగరావు రిబ్బన్ కట్ చేసి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.బక్కని నర్సింగ్ రావు మాట్లాడుతూ ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం, మందులు ఇవ్వడంతో పాటు పేదలకు కాంట్రాక్ట్ ఆపరేషన్లు ఉచితంగా చేయించడం హర్షనీయం అన్నారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లందరిని అభినందించారు. వైద్య శిబిరంలో కండ్ల పరీక్షలు కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ అనిల్ కుమార్ బృందం, దంత పరీక్షలు దమ్మైగూడ పద్మ సాయి డెంటల్ క్లినిక్స్ డాక్టర్ దినేష్ బృందం, కమల నగర్ శ్రీకర హాస్పిటల్స్ డాక్టర్ల బృందం బీపీ, షుగర్, జనరల్ పరీక్షలు డాక్టర్ కేర్ హోమియో ఏ ఎస్ రావ్ నగర్ బ్రాంచ్ డాక్టర్ల బృందం,నాగారం కుమారి, వెంకటేష్ వెల్నెస్ ప్రోగ్రాం చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 96 మందికి వైద్య సేవలు అందించడం జరిగింది. 17మందికి కాంట్రాక్ట్ ఆపరేషన్లు అవసరమయ్యాయి. ఈ క్యాంపులో కోఆర్డినేటర్ జివి రావు, దేవి రెడ్డి, సునీల్ కుమార్, పురుషోత్తం రెడ్డి తోపాటు గ్రామస్తులు పలువురు నాయకులు పాల్గొని చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోడ నర్సింగరావు, బిజెపి పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, చీర్యాల గ్రామ రామాలయం చైర్మన్ శివలింగాల శ్రీనివాస్ గౌడ్, కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్, బిఎస్పి పార్టీ మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు బోడ జంగయ్య, ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బక్కని కుమార్ – జెకే, అంబేద్కర్ సంఘం నాయకులు మలగల శివకుమార్, బత్తుల రామచందర్, ఎంఆర్పిఎస్ కీసర మండల వైస్ ప్రెసిడెంట్ కంచమేది సంతోష్, సిఐటియు కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు, సిఐటియు కీసర మండల నాయకులు

# వైసీపీకి శాశ్వత సమాధి కట్టాలి

**వినాశనం, విధ్వంసం ఎజెండా**

**గొడ్డలి ఆయన పార్టీ జెండా**

**రక్త చరిత్రే రాజనీతి**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**మీడియా సమావేశంలో నిమ్మల ధ్వజం.**

మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఉగ్రవాదాన్ని మించిన ఉన్మాదంతో రాష్ట్రంలో జగన్ రాజకీయాలు చేస్తున్నాడని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. 151 సీట్లు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించిన జగన్ ను మొన్నటి ఎన్నికలలో 11 సీట్లకే పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేసిన ప్రజలపై కక్ష పూనాడన్నారు. ఓ రాజకీయ ఉన్మాదిలా మారిపోయాడని విమర్శించారు. గడచిన 20 నెలలుగా ఆయన పార్టీ వికృత చేష్టలకు పోతోందన్నారు. కక్షలు, కార్పన్యాలు వినాశం, విధ్వంసం ఆయన ఎజెండా గాను, గొడ్డలి జెండా గాను, రక్త చరిత్ర రాజీనీతిగాను మార్చుకున్నారన్నారు.

**2029 లో "మేము వస్తే..**

ప్రజలకు ఏం చేస్తారు.? ఎలా ఉద్ధరిస్తారు.? చేసిన తప్పులు ఎలా సరిదిద్దుకుంటారు చెప్పడం మానేసి, ఉన్మాద ప్రేలాపనలు పేలుతున్నారని దుయ్యబట్టారు. వారి హిడెన్ ఏజెండాను నిసిగ్గుగా, బాహాటంగానే బయటపెడుతున్నారని విమర్శించారు. వారి నీచమైన భాషలో చెప్పాలంటే, చంపుతాం, నరుకుతాం, అంతు చూస్తాం, అంతం చేస్తాం, పగలు, ప్రతీకారాలు ఆయన రాజకీయ విధానాలుగా ప్రకటించుకుంటున్నారన్నారు. మేము వస్తే, ఉన్నవి పడగొడతాం, ఎక్కడి పనులు అక్కడే ఆపేస్తాం, యువతను మరింత చెడగొడతాం, అన్న చందాన దారుణంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మాదకద్రవ్యాలు అమ్మిస్తాం, మహిళలని బయటకు లాగుతాం, ఇవే ఆయన నేడు ఇస్తున్న రాజకీయ హామీలను చూసి సభ్య సమాజం సిగ్గుతో తలదించుకుంటుందని నిమ్మల ఆవేదన చెందారు. "మాకు బంధుప్రీతి లేదు, బయట వారైనా, బాబాయ్ అయినా రాజకీయంగా అడ్డొస్తే అంతం చేస్తాం" గొడ్డలి వేటు వేస్తాం, ఇంత ధారుణమా? ఇలాంటి వ్యాఖ్యల ద్వారా ఆయన ప్రజలకు ఇస్తున్న సందేశం ఏమిటి, అని రామానాయుడు ప్రశ్నించారు. నా తల్లి, చెల్లి తో సమానంగా చూస్తా, వాళ్లకి ఏం చేశానో, అంతకంటే ఎక్కువ మీకూ చేస్తా, ఇది జగన్ పార్టీ నయవంచక మహిళా విధానం. రాష్ట్రంలో 50 శాతం గా ఉన్న ఆడపడుచులు అంతా ఇలాంటి విపరీత ధోరణులపై ఆలోచించాలని మంత్రి కోరారు. వారు వస్తే ప్రభుత్వమే మళ్లీ మద్యం వ్యాపారం



చేస్తుంది. కొత్త కొత్త మాదకద్రవ్యాలను అందుబాటులో తీసుకొస్తుంది. మునుపటి మాదిరిగానే ఆయా వ్యాపారాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది, ఇది జగన్ పార్టీ యూత్ పాలసీ, అట అని రామానాయుడు విమర్శించారు. ఏ పార్టీ అయినా ఎన్నికలకు వెళ్ళేటప్పుడు నేరాలు అరికడతాం, రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పుతాం, అని చెప్పాల్సింది పోయి, పొట్టేళ్ల తలల మాదిరి, రప్పా, రప్పా డైలాగుతో నరకడమే తమ విధానం అంటూ ఆ పార్టీ బహిరంగంగానే ప్రకటిస్తోందడటంతో ప్రజలు భయకంపితులవుతున్నారని రామానాయుడు అన్నారు.

# వింత ప్రేమతో అంతమైన జీవితం


**- ఇద్దరి మధ్య ప్రేమ,హెచ్ఐవీ తో హైరానా**

**- ప్రేమికుడు,ప్రియురాలు పాలిట యమకింకరులు**

**- హాయ్ తో మొదలు,హెచ్ఐవీ ముగింపు**

**- తానే నా జీవితం అనుకున్నఅందరి ముందు దోషిని చేస్తాడనుకోలేదు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సమాజంలో సైకోలు ఆడపిల్లల జీవితాలను ఆగం చేస్తున్నారు. ఇరవై ఏళ్లకే వందేళ్లు పూర్తి చేస్తున్న మృగాలు. ప్రేమ పేరుతో కుటుంబానికి దూరం చేస్తూ, సైకో పేరుతో నరకం చూపిస్తూ నయవంచనకు గురి చేస్తూ నరకానికి దారి చూపిస్తున్నారు కేటుగాళ్లు. మాయమాటలతో ప్రేమలోకి దింపి దిన దినం చిత్రహింసలకు గురి చేసే యువత నగరంలో కోకొల్లలుగా దర్శనమిస్తారు. ఈ నేపథ్యంలో ఘట్ కేసర్ ప్రాంతంలో ఓ ఇద్దరు ప్రేమికులు చిన్నప్పటి నుంచి ప్రేమలో ఉన్నారు. అయితే కొంతకాలం క్రితం ప్రియుడు ప్రియురాలు ఎక్కడ దూరం అయిపోతుందని లోలోపల కుమిలిపోయేవాడు. కారణం అతనికి జీవితంలో నయం కాని మాయదారి జబ్బు దరి చేరింది.



**- హెచ్ఐవీ రాకున్నా, సూటిపోటి మాటలతో ఆత్మహత్యకు దారితీసింది:**

వైరస్ ఉన్న రక్తాన్ని ఎక్కించిన ఘటనలో బాధితురాలి రమణి ఆత్మహత్య. బాధితురాలి సూసైడ్ నోట్ లో పేర్కొన్నారు. ఘట్‌కేసర్ ప్రాంతంలో ప్రేమించిన వ్యక్తితో కలిసి బతకాలనుకుంది ఓ యువతి. అతడికి హెచ్ఐవీ ఉన్నట్లు తెలియడంతో ఇంట్లో పెళ్లికి నిరాకరించారు. భరించలేని అతడు కక్ష గట్టి ప్రేమించిన అమ్మాయికి కల్లిబొల్లి మాటలు చెప్పి తన రక్తాన్ని ఆమె శరీరంలో ఎక్కించాడు.ఈ ఘటనతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. విషయం స్థానికులకు తెలిసి (హెచ్ఐవీ) తీవ్ర మనస్థాపానికి గురైంది. హెచ్ఐవీ సోకనప్పటికీ సూటిపోటి మాటలతో కలత చెంది నెలరోజుల తరువాత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది అమాయక ప్రేమికురాలు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం ఐటీ కారిడార్ పీస్ పరిధిలో శు క్రవారం జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లాకు చెందిన మనోహర్(26 సంవత్సరాలు) కుటుంబం పాతికేళ్ల క్రితం నగరానికి వచ్చి ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉంటోంది. యువకుడు ట్రాన్స్‌పోర్ట్ సూపర్‌వైజర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. అతని తల్లిదండ్రులకు హెచ్ఐవీ ఉంది.తండ్రి కొన్నేళ్ల క్రితం మరణించాడు. అతను తమ ఇంటికి సమీపంలో ఉంటున్న మరదలు రమణి(24 ఏళ్లు)ని ఇష్టపడ్డాడు. పెద్దలు సమ్మతించటంతో ప్రేమగా మెలిగారు. వివాహానికి సిద్ధమయ్యే సమయంలో మనోహర్‌కు యువతి తండ్రి అనుమానంతో రక్త పరీక్షలు చేయించగా హెచ్ఐవీ ఉన్నట్లు తేలింది. దీంతో వివాహం రద్దు చేసుకున్నారు రమణి కుటుంబ సభ్యులు. చిన్ననాటి నుంచి ప్రేమించిన యువతి దూరం కావటంతో





భరించలేకపోయాడు మనోహర్.ఆమెను ఎల అయినా సొంతం చేసుకోవాలనే ఆలోచనతో ఆమెకూ హెచ్ఐవీ పాజిటివ్ ఉంటే తనతోనే వివాహం చేస్తారని క్రూరంగా(సైకో గా) ఆలోచించాడు.క్రితం నెల మార్చి 11న మెడికల్ షాపులో సిరంజీ కొని తన రక్తాన్ని ఎక్కించాడు.తర్వాత యువతి ఇంటికి వెళ్లి ఆమెకు బలవంతంగా అదే రక్తాన్ని ఎక్కించి పారిపోయాడు. బాధితురాలు విషయం కుటుంబ పెద్దలకు తెలియ కుండా రహస్యంగా ఉంచింది. కొద్దిరోజుల తరువాత ఆమెకు జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లినపుడు విషయం బయటపడింది. వైద్యపరీక్షల్లో యువతికి హెచ్ఐవీ సోకలేదని తేలింది. ఇప్పటికైనా తన కూతురుని కాపాడుకోవాలనే ఉద్దేశంతో బాధితురాలి తండ్రి పోలీసులకు చేశారు. పోలీసులు గతనెల 14న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం నిందితుడు జైలులో ఉన్నాడు. మనోవేదనతో కుమిలిపోయిన రమణి. తన జీవితంలో ఊహించని మార్పును యువతి తట్టుకోలేకపోయింది. ప్రేమించిన వ్యక్తే.తనకు హెచ్ఐవీ రక్తం ఎక్కించిన విషయం బయటకు రాగానే. సమాజంలో స్నేహితులు దూరమయ్యారు,బంధువులు ముఖం చాటేశారు. బయటకెళితే సూటిపోటి మాటలు.దారెంట నడుస్తుంటే పక్కకు జరిగే ఇరుగుపొరుగు. ఎక్కడికెళ్లినా వింతగా చూడటంతో తల్లడిల్లిపోయింది.ఈ మనోవేదనతో ఉరివేసుకుంది. తల్లిదండ్రులు ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినా. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

**- అమ్మా.. నన్ను క్షమించు.. సమాజంలో ఆడపిల్లలు తస్మాత్ జాగ్రత్త**

"అతడితో పెళ్లి వద్దని అమ్మానాన్న చెప్పినా వినలేదు. నా జీవితం ఆగమవుతుందన్నారు. హెచ్ఐవీ అంత ప్రమాదమని నాకు తెలియదు. ఇంట్లోవాళ్లంతా చెప్పాక హెచ్ఐవీ ఎంత సీరియసో తెలిసింది. అమ్మా క్షమించు, నువ్వు కష్టపడి చదివించినా నా జీవితం నాశనం చేసుకున్నా. మరో జన్మంటూ ఉంటే నీ కడుపులోనే మళ్ళీ పుట్టాలని ఉంది. చిన్నా, మున్నా అమ్మా నాన్నలను జాగ్రత్తగా చూసుకోండి. వాళ్లు చెప్పినట్లు వినండి. నన్ను క్షమించండి. గౌరవం, విలువ పోయాక "బతుకే వ్యర్థం" అంటూ లేఖలో తన వేదన పంచుకుంది. మరో విషయం ఏమిటంటే ఆడపిల్లలు ప్రేమ పేరుతో మోసం చేసే వ్యక్తులు మీ పక్కనే మకాం వేసి ఉన్నారు, మాయ మాటలు చెప్పి జీవితాన్ని, కుటుంబాన్ని నాసనం చేస్తారు. మన గురించి ఎన్నో కలలు కనే కన్న తల్లిదండ్రుల ముందే తనువు చాలిస్తున్నాం. దయ చేసి తల్లిదండ్రుల మాటలో నిజం జీవితం దాగి ఉంది.

## అమరావతి వేదికగా సాకారమవుతున్న

# భారత క్వాంటం విప్లవం

**క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీతో ఏపీ నుంచి**

**నూతన టెక్ శకం ప్రారంభం**

**ఏప్రిల్ 14న 1 ఎస్, 1 క్యూ క్వాంటం టెస్ట్ బెడ్స్**

**ను ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి(ప్రశ్న న్యూస్) ప్రపంచ క్వాంటం డే పురస్కరించుకుని దేశ చరిత్రలో ఓ కీలక ఘట్టానికి ఆంధ్రప్రదేశ్ వేదిక కానుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో భాగంగా ఏప్రిల్ 14వ తేదీన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, మేధా టవర్స్ లో రెండు వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. అమరావతి కేంద్రంగా ఆవిష్కృతం అవుతున్న క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీతో టెక్ శకంలో నూతన అధ్యాయానికి నాంది పడనుంది. గన్నవరంలోని మేధా టవర్స్ తో పాటు రాజధానిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటు అవుతున్న 1ఎస్, 1 క్యూ పేరిట రెండు వేర్వేరు క్వాంటం టెస్టింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది. దేశీయంగా తయారైన ఈ క్వాంటం రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీతో క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్ ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యం అమరావతి క్వాంటం వ్యాలీకి రానుంది. మేధాటవర్స్ లో క్యూబిటెక్ సంస్థ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లు ఏర్పాటు చేస్తున్న ఈ క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ టెస్ట్ బెడ్ లు క్వాంటం హార్డ్ వేర్ తయారీలో కీలకం కానున్నాయి. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే ఈ మినీ క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్ లు క్వాంటం ఉపకరణాలను పరీక్షించేలా తోడ్పాటు అందించనున్నాయి. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాలు తయారు చేసే కంపెనీలతో పాటు పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు ఉపయోగపడేలా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఓపెన్ యాక్సెస్ రిఫరెన్సు ఫెసిలిటీని ఏర్పాటు చేశారు.

**స్వదేశీ టెక్నాలజీతో రిఫరెన్సు ఫెసిలిటీ**

అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఈ రెండు క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీల్లోనూ పూర్తిగా స్వదేశంలో తయారైన ఉపకరణాలనే ఉపయోగించారు. మేధాటవర్స్ లో క్యూబిటెక్ సంస్థ 1 క్యూ పేరిట క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్ ను ఏర్పాటు చేసింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో 1 ఎస్ పేరిట సూపర్ కండక్టింగ్ టెక్నాలజీతో క్వాంటం టెస్ట్ బెడ్ ను నిర్మించారు. ఈ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఏర్పాటులో టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, డీఆర్డీఓ లాంటి సంస్థలు సహకారం అందించాయి. దేశంలోనే



తొలిసారిగా ఏర్పాటైన ఈ టెస్ట్ బెడ్ ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగంలోని పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్ ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరు కానున్నారు. ఏపీలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్ గా దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు

# రామన్నపేటలో రామాయణ నాటకం -మంత్రాముగ్దులైన ప్రేక్షకులు

- రావణాసురుడి పాత్రలో "సావనపల్లి శ్రీనివాస్" ప్రత్యేక ఆకర్షణ
- ప్రాచీన కళలను కాపాడాలి - వక్తల పిలుపు మధ్య విజయవంతమైన నాటకం


రామాయణ సన్నివేశంలో రావణుడు,సూర్పనక.

వేములవాడ / చందుర్తి (ప్రశ్న న్యూస్) చందుర్తి మండలం, రామన్నపేట గ్రామంలో ఏప్రిల్ 9 నుంచి 11 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా మహాభారత కళాకారుల బృందం ఆధ్వర్యంలో రామాయణ నాటకం అద్భుతంగా ప్రదర్శించబడింది. మూడు రోజుల పాటు సాగిన ఈ సాంస్కృతిక కార్యక్రమం గ్రామ ప్రజలను ఆకట్టుకొని విశేష స్పందన పొందింది.ముఖ్యంగా రావణాసురుడి పాత్రలో ఆర్టీసీ ఉద్యోగి సావనపల్లి శ్రీనివాస్ చూపించిన నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన వేషధారణ,భావవ్యక్తీకరణ నాటకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్,సర్కిల్ ఇన్స్పెక్టర్, కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు బోళ్ళ కొమురయ్య, రాష్ట్ర కళాకారుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్, ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ల పోశెట్టి తదితరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సీనియర్ కళాకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాటకాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, ఇలాంటి ప్రాచీన కళలను భావితరాలకు అందించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బీసీ హక్కుల కోసం కృషి చేస్తా

- బీసీ సాధికారత సంఘం జిల్లా అధికార ప్రతినిధి : పిన్నింటి హన్మాండ్లు
- బీసీ సాధికారిత సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా పిన్నింటి హన్మాండ్లు నియామకం



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్లా జిల్లాలో బీసీ సాధికారిత సంఘం బలోపేతానికి భాగంగా పిన్నింటి హన్మాండ్లును జిల్లా అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ నియామకంపై పిన్నింటి హన్మాండ్లు స్పందిస్తూ, బీసీల హక్కుల సాధన, సంక్షేమం, ఐక్యత కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో సంఘాన్ని మరింత పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇదిలా ఉండగా, పిన్నింటి హన్మాండ్లును జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల పలువురు బీసీ నాయకులు, వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# ఇంటర్ ఫలితాల్లో మంథని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ

-ఎంపీసీలో 987మార్కులతో శ్రీజ, 975 మార్కులతో పెండ్యాల శ్రీనిధిల ప్రభంజనం




మంథని(, ప్రశ్న న్యూస్)2026 ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు కాలేజీలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సత్తా చాటాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం తగ్గినా అత్యధిక మార్కులు కైవసం చేసుకుని మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. ఇంటర్మీడియట్ సీనియర్, జూనియర్ విభాగాల్లో ఉత్తమ మార్కులు సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. విద్యార్థులను ఆయా కళాశాలల అధ్యాపకులు అభినందించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కళాశాలకు చెందిన గుండోజు శ్రీజ 1000 మార్కులకు 987, పెండ్యాల శ్రీనిధి 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. బైపీసీ విభాగంలో శనిగరం సుధీష్ణ 1000 మార్కులకు గాను 961 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వేముల మహిత 470 మార్కులకు 464 మార్కులు, తోట హాసిని 458, బైపీసీ విభాగంలో కోడూరి శివాని 440 మార్కులకు గాను 434 మార్కులు, నాగుల లక్ష్మీ ప్రసన్న430 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో గన్నవరం సమవర్ధిని 500 మార్కులకు 421, హెచ్ ఈ సి విభాగంలో బోయిని శ్రీ లాలిత్య 500 మార్కులకు గాను 478 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, సహకరించిన అధ్యాపకులు వారి తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ బాలోజీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని గొప్ప ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోషకాల గనులు మొలకెత్తిన విత్తనాలు

- ఖర్చు తక్కువ.. ఆరోగ్యం ఎక్కువ
- తక్కువ ఖర్చులో అధిక పోషక విలువలు ఎక్కువ
- ఆసక్తి చూపుతున్న ప్రజలు, యువత సైతం మొగ్గు
- వ్యాయామం అనంతరం తీసుకోవాలని వైద్యుల సూచన
- పెసలు, శనిగలు, బెబ్బర్లు, గోధుమలు, మెంతులు వంటి ధాన్యాలు
- రోజూ వ్యాయామం తరువాత మొలకెత్తిన విత్తనాలు తినాలి
- విటమిన్ ఎ,బీ,సీ ఐరన్, కాల్షియం, పొటాషియం, పీచు ఎక్కువ
- మొలకెత్తిన గింజలతో మాంసాహారానికి సమానంగా ప్రోటీన్
- శారీరక, మానసిక ఆరోగ్యానికి మంచి ఉపకారాలు



ఉరుకులు, పరుగులతో నిత్యం ప్రజలు సతమతమవుతున్నారు. ప్రధానంగా ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం దైనందిక జీవితంలో క్షణం కూడా తీరిక లేకుండా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాల్సి వస్తుంది. దీంతో వయసుతో నిమిత్తం లేకుండా బిపి, మధుమేహం (షుగర్), గుండెపోటు, ఉబ్బకాయం, తదితర రుగ్మతలతో అనారోగ్యం పాలవుతున్నారు.



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఉరుకులు, పరుగులతో నిత్యం ప్రజలు సతమతమవుతున్నారు. ప్రధానశీగా ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం దైనందిక జీవితంలో క్షణం కూడా తీరిక లేకుండా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాల్సి వస్తుంది. దీంతో వయసుతో నిమిత్తం లేకుండా బిపి, మధుమేహం (షుగర్), గుండెపోటు, ఉబ్బకాయం, తదితర రుగ్మతలతో అనారోగ్యం పాలవుతున్నారు. ఈ నేపథ్య 0లో వైద్యులను ఆశ్రయిస్తూ వేలాది రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ప్రశా ంతమైన జీవితాన్ని గడపాలని, ప్రతి రోజు వ్యాయామం చేయడంతో పాటు, ఆహారనియమాలలో మార్పులుచేసుకొవాలని వైద్యులు సూచిస్తున్నారు. దాంతొ పాటు మొలకెత్తిన విత్తనాలు తింటే ఆరోగ్యం మెరుగవడమే కాకుండా తక్కువ ఖర్చులోనే అధిక పోషక విలువలు గల ఆహారం లభిస్తుందని పేర్కొంటున్నారు. ఇటీవల ప్రజలు మొలకెత్తిన విత్తనాలు తినడానికి ఆసక్తి చూపుతున్నారు. పెసలు శనిగలు, బెబ్బర్లు, గోధుమలు, మెంతులు తదితర ధాన్యాలను మెలుకెత్తిన తర్వాత తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, మొలకెత్తిన గింజలతో మానవుని అవసరమైన పోషక విలువలు గల ఆహార పదార్థాలు పుష్కలంగా లభి స్తాయని పరిశోధనల సైతం వెల్లడైంది.

## ఖర్చు తక్కువ... ఆరోగ్యం ఎక్కువ..

మొలకెత్తిన విత్తనాలు తయారు చేసేందుకు పెద్ద కష్టమేమీ కాదు. మన మార్కెట్లో తక్కువ ధరకు దొరికే వేరు శెనగలు, బొబ్బర్లు, పెసర్లు లాంటి వాటిని ఆహారంగా తీసుకునే ముందు రోజు వాటిని శుభ్రంగా కడిగి నీటిలో మూడు నుంచి నాలుగు గంటల పాటు నాన బెట్టాలి. తర్వాత వాటిని ఒక పొడి వస్త్రంలో ఉంచినట్లయితే ఉదయం వరకు మొలకెత్తిన విత్తనాలు ఆహారంగా తీసుకు నేందుకు సిద్ధంగా ఉంటాయి. ఇలా తక్కువ ఖర్చుతో కూడుకున్న ఆహారం మనం రోజు వ్యాయామం చేసిన తర్వాత క్రమం తప్పకుండా తీసుకుంటే ఎలాంటి రోగాలు కూడా మన దరిచేరకుండా ఉం టాయని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. మన ప్రధాన ఆహారమైన బియ్యం కన్నా ఎక్కువ రేట్ల పోషక విలువలు, తక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్లు, మొలకెత్తిన గింజలలో ఉంటాయని వైద్యులు సూచి స్తున్నారు. ఈ మొలకెత్తిన పదార్థాలను ఆహారంగా తీసుకోవడం వలన మన శరీరానికి విటమిన్ ఏ.బి.సి.తో పాటు సూక్ష్మ పోషకాలు, ఐరన్, పొటాషియం, కాల్షియం, పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. మొలకెత్తిన విత్తనాలు పలు షాపులలో విరివిగా బివిధ రకాల లభిస్తున్నాయి. శుభకార్యాలలో సైతం మొలకెత్తిన గింజలను వడ్డిస్తున్నారు.

# గ్రామ రజక సంఘం బలోపేతానికి, సంక్షేమానికి కృషి చేస్తా

- బోయినిపల్లి గ్రామ రజక సంఘం నూతన అధ్యక్షులు : దుద్దెల లచ్చయ్య
- ఏకగ్రీవంగా ఎన్నికైన బోయినిపల్లి గ్రామ రజక సంఘం నూతన కార్యవర్గం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని బోయినిపల్లి గ్రామ రజక సంఘం ఎన్నికలు సౌహార్ద వాతావరణంలో ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో సంఘ సభ్యుల సమ్మతితో గంగిపెల్లి మొండయ్యను గౌరవ అధ్యక్షుడిగా దుద్దెల లచ్చయ్యను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడిగా గంగిపెల్లి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా గంగిపెల్లి ముని, సంయుక్త కార్యదర్శిగా దుద్దెల ప్రవీణ్, కోశాధికారిగా దుద్దెల మల్లేశం బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా దుద్దెల మల్లేశం, దుద్దెల రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నుకున్న నాయకత్వం సంఘ బలోపేతానికి కృషి చేయాలని, సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన గ్రామ రజక సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన దుద్దెల లచ్చయ్య మాట్లాడుతూ రజక సంఘం బలోపేతానికి, సంఘం సంక్షేమానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.గ్రామంలో రజక సంఘ అభివృద్ధికి ఈ కమిటీ సమిష్టిగా పనిచేస్తుందని లచ్చయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# పటాన్‌చెరులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఘన సన్మాన సభ

- మంత్రుల సమక్షంలో మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



పటాన్‌చెరు( ప్రశ్న న్యూస్ ) పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఏర్పాటైన సందర్భంగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు మార్కెట్ ప్రాంగణంలో ఘనంగా సన్మాన సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు , సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, మార్కెట్ కమిటీ నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారిని ఘనంగా సన్మానించారు. నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కమిటీకి శివానందం చైర్మన్‌గా, రాజశేఖర్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా బిక్షపతి, మైపాల్, నాగరాజు, నర్సింలు, బాలరాజ్, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్ కుమార్ గౌడ్, ఇమ్రాన్, సునీత, హమీద్, సామయ్య, మల్లయ్య, గోపాల్ రెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేతల పర్వం కొనసాగుతోంది

ప్రభుత్వ భూముల పరిరక్షణ లక్ష్యంగా హైడ్రా



అమీన్‌పూర్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ భూముల పరిరక్షణను ప్రధాన ధ్యేయంగా తీసుకుని ఐలాపూర్‌లో హైడ్రా చేపట్టిన కూల్చివేతల కార్యక్రమం ఆదివారం సాయంత్రం వరకు కొనసాగింది. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ చర్యలు రెండు రోజులుగా నిరంతరంగా కొనసాగుతుండటం గమనార్హం.అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలుఈ కూల్చివేతలలో భాగంగా న్యాయవాది ముఖీమ్‌కు చెందిన గెస్ట్ హౌస్‌ను పూర్తిగా నేలమట్టం చేశారు. అలాగే అతని సోదరుడు అజీమ్ నిర్మించిన బహుళ అంతస్తుల భవనాన్ని పక్కనే నివసిస్తున్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా దశలవారీగా తొలగిస్తున్నారు.సాధారణ ప్రజలకు ఉపశమనంభూమాఫియా అక్రమంగా క్రయవిక్రయాలు జరిపిన భూముల్లో మోసపోయిన సాధారణ పౌరులు కూడా ఉన్న నేపథ్యంలో, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా హైడ్రా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.800 ఎకరాలకు ఫెన్సింగ్ ప్రక్రియమిగిలిన ప్రభుత్వ భూమి సుమారు 800 ఎకరాలకు ఫెన్సింగ్ వేయించే ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమై ఆదివారం సాయంత్రం వరకు కొనసాగింది. భవిష్యత్తులో కబ్జాలు జరగకుండా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.రోడ్డు పక్కన దుకాణాల తొలగింపుబీరంగూడ కమాన్ నుంచి కిష్టారెడ్డిపేట వెళ్లే మార్గంలో ఐలాపూర్ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణ సముదాయాలను కూడా హైడ్రా అధికారులు తొలగిస్తున్నారు.కబ్జాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలుఇకపై ఐలాపూర్‌లో ప్రభుత్వ భూములపై కబ్జాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ఫెన్సింగ్ ద్వారా భూములను రక్షిస్తామని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు.

# చెలిమి ఫౌండేషన్ ద్వారా 86వ సేవా కార్యక్రమం



గజ్వేల్(ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ గ్రామానికి చెందిన సల్లూరి మహేష్ అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్నాడు. గత ఏడాది నుంచి ఆయనకు రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో ప్రస్తుతం డయాలసిస్ చికిత్స పొందుతున్నాడు.ఈ నేపథ్యంలో ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 86వ సేవా కార్యక్రమంగా రూ.11,500 నగదు రూ.3,500 విలువైన నిత్యావసర సరుకులు అందజేశారు. మొత్తం రూ.15,000 విలువైన సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగపూరి రమేష్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు టెంటు నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.




## మరో విభిన్న కథతో తిరువీర్..

### – ఆకట్టుకుంటున్న 'పాపం ప్రతాప్' ట్రైలర్

'మసూద', 'పరేషాన్' 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్' వంటి వైవిధ్యమైన సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తిరువీర్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'పాపం ప్రతాప్'. ఏ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్ర ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఒక సామాన్యమైన వ్యక్తి జీవితంలో ఎదురయ్యే వింతైన, వినోదాత్మకమైన సంఘటనల నేపథ్యంలో ఈ సినిమా సాగనుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్‌కు తగ్గట్టే హీరో 'ప్రతాప్' పడే కష్టాలు, చుట్టూ ఉన్న పరిస్థితులు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సహజసిద్ధమైన నటనతో ఆకట్టుకునే తిరువీర్, ఈ సినిమాలో కూడా తనదైన మేనరిజమ్స్‌తో మరోసారి మెప్పించనున్నాడు. ట్రైలర్‌లో చూపించిన విజువల్స్ మరియు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమా మూడ్‌ను చక్కగా ఎలివేట్ చేశాయి. కేవలం వినోదం మాత్రమే కాకుండా, కథలో ఏదో బలమైన పాయింట్ ఉందనే సంకేతాన్ని ట్రైలర్ ఇస్తోంది. ప్రస్తుతం అన్ని పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎస్.పీ దుర్గ నరేష్ దర్శకత్వం వహిస్తుండగా.. రాకేష్ రెడ్డి గడ్డం, రుద్రదేవ్ మాదిరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాయల్ రాధకృష్ణ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది.

## గేదెల రాజు కాస్త ఆలస్యంగా..



రఘు కుంచె టైటిల్ రోల్ పోషించిన చిత్రం 'గేదెల రాజు'. 'కాకినాడ తాలూకా' అనేది ఉపశీర్షిక. చైతన్య మోటూరి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'నిజానికి ఈ సినిమాను ఈ నెల 17నే విడుదల చేయాలనుకున్నాం. కానీ ఆ రోజున తొమ్మిది సినిమాలు విడుదల కానుండటంతో మా సినిమాను ఈ నెల 24కి వాయిదా వేశాం. కంటెంట్ ఉన్న సినిమాను పది సినిమాల మధ్య విడుదల చేసి ఆస్థిత్వాన్ని కోల్పోకూడదనే ఉద్దేశ్యంతోనే మా సినిమాను మరుసటి వారానికి వాయిదా వేశాం' అని మేకర్స్ ప్రకటనలో పేర్కొన్నారు.



## లగ్జరీ కోసం లక్షలు

సినీతారలంటేనే.. లగ్జరీకి కేరాఫ్ అడ్రస్! వాళ్లు వాడే ప్రతి వస్తువూ ఖరీదైనదే! అయితే, సంపద, హోదాను ప్రదర్శించాలనే తపనతోనే సినీతారలు ఇలా లక్షలు ఖర్చు చేస్తుంటారట. ఇష్టం లేకపోయినా విలాసవంతమైన బ్రాండ్లను కొనుగోలు చేయాల్సి వస్తుందట. బాలీవుడ్ సీనియర్ నటి సమీరా రెడ్డి.. పంచుకున్న ముచ్చట్లివి. ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. బాలీవుడ్ హీరోయిన్ల లగ్జరీ లైఫ్‌స్టయిల్ గురించిన సంగతులను పంచుకున్నది. "కెరీర్ మొదట్లో ఇక్కడ నిలదొక్కుకోవడానికి ఎంతో కష్టపడాల్సి వచ్చింది. ట్రెండీ లుక్‌లో కనిపించడం కోసం విలాసవంతమైన బ్రాండ్ల వస్తువులు కొనుగోలు చేశా. ఇందుకోసం భారీగా ఖర్చు చేశా. ఎందుకంటే.. మనం కూడా బాలీవుడ్ వాతావరణానికి తగినట్లుగా కనిపించాలి కదా! ఈక్రమంలో ఎంతో ఒత్తిడికి గురయ్యా!" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది సమీరారెడ్డి. ఇక పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలినాళ్లలో తన దగ్గర అన్నీ లేటెస్ట్ బ్యాగులే ఉండాలని అనుకునేదట సమీరా. బాలీవుడ్ కల్చర్‌కు తగినట్లుగా ఉండాలనే ఒత్తిడిలో.. లక్షలు ఖర్చుపెట్టి బ్రాండెడ్ బ్యాగులు కొనేదట. ఎందుకంటే తాను ఓ స్థాయికి చేరుకున్నానని అందరూ అనుకోవాలనేది ఆమె కోరికగా ఉండేదట. "1.7 లక్షలు పెట్టి లూయిస్ విట్టన్ టోట్ బ్యాగ్ కొన్నా. అప్పట్లో ఎయిర్‌పోర్ట్ నుంచి బయటికి వచ్చే హీరోయిన్లపైనే అందరి ఫోకస్ ఉండేది. అక్కడ మనం ఎలా కనిపించామన్న దాన్నిబట్టే.. ఎదుటివారు మనల్ని అంచనా వేసేవారు. అప్పటి టాప్ హీరోయిన్స్ అందరూ ఈ భారీ బ్యాగులను భుజానికి తగిలించుకుని ఎయిర్‌పోర్ట్‌లో కనిపించేవారు. దాంతో నాకూ ఒక ఎయిర్‌పోర్ట్ లుక్ ఉండాలని అనుకున్నా. నా దగ్గర ఏముందో చూపించాలనే.. లక్షలు ఖర్చు చేసి లగ్జరీ బ్యాగ్లను కొన్నా. వీటికి బదులు గోల్డ్ బిస్కెట్ కొనుగోలు చేసుంటే బాగుండేది!" అంటూ చెప్పుకొచ్చింది. అయితే, అదంతా గతకాలమనీ, ఇప్పుడు పూర్తిగా ఆర్గానిక్ దుస్తులకే అలవాటు పడిపోయాననీ అంటున్నది. తన దగ్గర ఎంతో హుందాగా కనిపించే బట్టలున్నా.. వాటిని పెద్దగా ముట్టుకోవడం లేదని చెప్పింది. గోవాకు మకాం మార్చినప్పటి నుంచే.. ఫాస్ట్ ఫ్యాషన్ పక్కనపెట్టి, తన దగ్గరున్న దుస్తులనే రకరకాలుగా కలిపి ధరిస్తున్నానని వెల్లడించింది. ప్రస్తుతం సమీరా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక సమీరా వృత్తిగత జీవితం విషయానికి వస్తే.. రాజమండ్రికి చెందిన సమీరా రెడ్డి, టాలీవుడ్‌తోపాటూ బాలీవుడ్‌లోనూ రాణించింది. 2002లో వచ్చిన 'మైనే దిల్ తుఝ్కో దియా' సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. 2005లో జూనియర్ ఎన్టీఆర్ సరసన 'నరసింహుడు'తో తెలుగువారిని పలకరించింది. ఆ తర్వాత జై చిరంజీవా, అశోక్ చిత్రాలతో మెప్పించింది. కానీ, తెలుగులో అనుకున్న సక్సెస్ దక్కకపోవడంతో.. పూర్తిగా హిందీ చిత్రాలకే పరిమితమైంది. ఆ తర్వాత బెంగాలీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లోనూ నటించింది. 2013లో వచ్చిన 'వరదనాయక' అనే కన్నడ సినిమాలో చివరిసారిగా తెరపై కనిపించింది సమీరా రెడ్డి. 2014లో అక్షయ్ వర్దేను వివాహం చేసుకున్న తర్వాత.. పరిశ్రమకు పూర్తిగా దూరమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. ఫిట్‌నెస్, వెయిట్ లాస్ విషయాలను అభిమానులతో పంచుకుంటున్నది.

## బేబమ్మ ఖాతాలో మరో ఫ్లాప్

### అనిల్ రావిపూడి యూటర్న్ తీసుకుంటారా?



'ఉప్పెన'తో సంచలనం సృష్టించిన కృతి శెట్టి వరుస పరాజయాల వల్ల టాలీవుడ్‌లో గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నారు. ఇటీవల తమిళ చిత్రం 'హ×ఖ' కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో ఆమెపై 'ఐరన్ లెగ్' అనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో దర్శకుడు అనిల్ రావిపూడి తన తదుపరి భారీ మల్టీస్టారర్‌లో కృతికి అవకాశం ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. వెంకటేష్, కల్యాణ్ రామ్ నటిస్తున్న ఈ చిత్రంలో కృతి కీలక పాత్ర పోషించనుంది. అనిల్ రావిపూడి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కృతి కెరీర్‌కు ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది.టాలీవుడ్ తెరపై 'బేబమ్మ'గా మెరిసి కుర్రకారు గుండెల్లో చెరగని ముద్ర వేసింది కన్నడ బ్యూటీ కృతి శెట్టి . 'ఉప్పెన' వంటి బ్లాక్ బస్టర్ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన అమ్మడు మొదటి మూడు సినిమాలతో ('ఉప్పెన', 'శ్యామ్ సింగరాయ్', 'బంగార్రాజు') వరుస విజయాలు అందుకుని గోల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకుంది. హ్యాట్రిక్ హిట్స్ తర్వాత కృతి నటించిన 'ది వారియర్', 'మాచర్ల నియోజకవర్గం', 'కస్టడీ' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూశాయి. దీంతో తెలుగులో అవకాశాలు నెమ్మదించడంతో ఆమె తన మకాంను కోలీవుడ్‌కు మార్చింది. ఈ సినిమా కూడా విజయం సాధించకపోవడంతో కృతి కెరీర్ డైలమాలో పడిందనే వార్తలు వినిపిస్తున్నాయి. వరుస పరాజయాల నేపథ్యంలో కృతికి ఇక టాలీవుడ్‌లో ఛాన్స్ దక్కడం కష్టమేనని అందరూ భావిస్తున్న తరుణంలో హిట్ మెషీన్ అనిల్ రావిపూడి ఆమెకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ మల్టీస్టారర్ చిత్రంలో కృతి శెట్టిని కథానాయికగా ఎంపిక చేసినట్లు అనిల్ అధికారికంగా ధృవీకరించారు. ఈ చిత్రంలో ఆమె కల్యాణ్ రామ్ సరసన కనిపించనున్నట్లు తెలుస్తోంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న నటీమణులను తీసుకోవడానికి దర్శకులు వెనకడుగు వేస్తున్నా, అనిల్ మాత్రం కృతి నటనపై, ఆమె తెలుగు మాట్లాడే తీరుపై నమ్మకంతో ఈ రిస్క్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. అయితే తాజా ఫ్లాప్‌తో కృతిశెట్టిని అనిల్ రావిపూడి తీసుకుంటారా?.. లేక పక్కన పెట్టేస్తారా? అన్న చర్చ ఇండస్ట్రీలో నడుస్తోంది. మరోవైపు తనపై 'ఐరన్ లెగ్' అనే ముద్ర వేయడంపై కృతి శెట్టి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఎమోషనల్ అయ్యారు.

ప్రతి సినిమా కోసం తాను వంద శాతం కష్టపడతానని, అయితే సినిమా ఫలితం బాగులేనప్పుడు కేవలం తనను మాత్రమే బాధ్యురాలిని చేస్తూ ట్రోల్ చేయడం తనను మానసికంగా ఇబ్బంది పెడుతోందని కన్నీరు పెట్టుకున్నారు. "సినిమా విజయం అనేది కథ, దర్శకత్వంపై ఆధారపడి ఉంటుంది. ఉప్పెన తర్వాత మళ్లీ అలాంటి బలమైన పాత్రలు దక్కకపోవడమే నా కెరీర్‌కు లోటుగా అనిపిస్తోంది. పని చేయడం మాత్రమే నా చేతిలో ఉంది, ఫలితం కాదు" అని ఆమె పేర్కొన్నారు. కష్టకాలంలో ఉన్న తనకు సీనియర్ నటి నయనతార ధైర్యం చెప్పారని ఆమె వెల్లడించారు. ఏదేమైనా అనిల్ రావిపూడి చిత్రం కృతికి కెరీర్ బూస్ట్‌గా మారుతుందో లేదో వేచి చూడాలి.

## ఆశా భోంస్లే కేవలం ఒక గాయని కాదు...

### ఒక శకానికి గుండె చప్పుడు: రామ్ గోపాల్ వర్మ ఎమోషనల్ ట్వీట్



ప్రముఖ గాయని, లెజెండ్ ఆశా భోంస్లే మృతి పట్ల ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆమె కేవలం ఒక గాయని మాత్రమే కాదని, ఒక శకానికి గుండెచప్పుడు వంటి వారని అభివర్ణించారు. ఆశాజీతో తనకున్న అనుబంధాన్ని, ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ వర్మ నివాళు లర్పించారు."ఈరోజు నా ఆల్ టైమ్ ఫేవరెట్ సింగర్, లెజెండరీ ఆశా భోంస్లే గారి మరణ వార్త విని తీవ్రంగా చలించిపోయాను. ఆమె గురించి ఆలోచిస్తుంటే ఎన్నో జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి. 'రంగీలా' సినిమాకు ఏఆర్ రెహమాన్ అద్భుతమైన సంగీతం అందించినా, ఆ పాటలకు అమరత్వాన్ని, యవ్వనపు ఉత్సాహాన్ని ఇచ్చింది కేవలం ఆశా గారి గొంతు మాత్రమే. "రంగీలా రే" కేవలం ఒక పాట కాదు, బాలీవుడ్‌ను కుదిపేసిన ఒక ఉరుములాంటిది. ముంబై వీధుల్లో ఊర్మిళా మటోండ్కర్ ఎలక్ట్రిఫైయింగ్ స్టెప్పులకు, ఆశా గారి కొంటెతనం, ఉత్సాహం నిండిన గానం తోడై వెండితెరపై అద్భుతమైన మ్యాజిక్ సృష్టించాయి.ఆమె స్టూడియోలోకి అడుగుపెట్టే తీరే వేరు. ఒక మహారాణిలా వచ్చినా, రెహమాన్ లాంటి కొత్త తరం సంగీత దర్శకుడితో పనిచేస్తున్నప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవాలనే చిన్నపిల్లల కుతూహలంతో ఉండేవారు. ఒకే టేక్‌లో, చిన్న చిన్న మార్పులతో ఆమె పాడే విధానం ఓ ప్రభంజనంలా ఉండేది.యాదృశ్చికంగా, ఈరోజే నా సినిమా 'కంపెనీ'లోని 'ఖల్లాస్' పాట విడుదలై 24 ఏళ్లు పూర్తయింది. ఇషా కొప్పికర్‌పై చిత్రీకరించిన ఆ హై ఓల్టేజ్ ఐటమ్ సాంగ్, ఆశా గారి పవర్‌ఫుల్ వాయిస్ వల్లే ఒక ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది. ఆ పాట ఇప్పటికీ అదే శక్తితో వినిపిస్తుంది. ఆశా గారు కేవలం ఒక గాయని కాదు, ఆమె ఒక తరం మొత్తానికి గుండెచప్పుడు. శాస్త్రీయ సంగీతం నుంచి ఆధునిక బీట్స్ వరకు, ఎన్నో భాషల్లో, ఎన్నో భావోద్వేగాలను తన గొంతులో పలికించారు. మనుషుల అన్ని రకాల భావాలను ఆమెలా పండించిన వారు మరొకరు లేరు. మీరు మరో లోకానికి వెళ్లి ఉండొచ్చు ఆశా జీ, కానీ మీ సంగీతం ఇక్కడ శాశ్వతంగా ఉంటుంది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి" అంటూ వర్మ ఎమోషనల్ ట్వీట్ చేశారు.

## మాస్ మెచ్చేలా హరుడు



శ్రీసీతారాముల కల్యాణం చూతము రారండి, అన్నయ్య, ప్రేమకోసం, శివరామరాజు చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరో వెంకట్.. కాస్త విరామం తర్వాత మళ్లీ నటిస్తున్న చిత్రం 'హరుడు'. ఈ చిత్రానికి నిర్మాత కూడా ఆయనే కావడం విశేషం.

రాజ్ తాళ్లూరి దర్శకుడు. మే 8న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. వెంకట్ మాట్లాడుతూ 'దర్శకుడు రాజ్ తాళ్లూరి అద్భుతంగా సినిమా తీశాడు. ఈ కథలో ప్రతి పాత్రకూ ప్రాధాన్యత ఉంటుంది. సాంకేతికంగా కూడా సినిమా అభినందనీయంగా ఉంటుంది. ఖర్చుకు వెనుకాడకుండా నిర్మించిన ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్ అందరికీ నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నాం' అన్నారు. వెంకట్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టారని, మంచి సినిమాను ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని దర్శకుడు రాజ్ తాళ్లూరి నమ్మకం వ్యక్తం చేశారు. ఇంకా అతిథిగా విచ్చేసిన చంద్రమహేశ్‌తో పాటు ప్రవీణ్, సంగీత దర్శకుడు మణి జిన్న, డీఓపీ ఆనంద్, నటీనటులు అలీ, లత, వేద్విక కూడా మాట్లాడారు.

# స్తంభంపల్లిలో 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్‌కు రంగం సిద్ధం

**- స్థానిక యువత ప్రతిభకు వేదికగా "కేసీఆర్ కప్" క్రీడా పోటీలు**

**- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు : కత్తెరపాక ఉమా కొండయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలో క్రీడా ఉత్సాహాన్ని పెంపొందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ బోయినిపల్లి మండల అధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ స్తంభంపల్లి గ్రామంలో ఏప్రిల్ 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనుందని,టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలను బోయినిపల్లి మండలం తరఫున ముగ్గురు నిర్వాహకులకు అప్పగించినట్లు బీఆర్ఎస్ పార్టీ బోయినిపల్లి మండల అధ్యక్షుడు కత్తెరపాక ఉమా కొండయ్య తెలిపారు.

**నియమిత నిర్వాహకులు:**

గుంటి శంకర్ (9490285942), అక్కెనపల్లి కరుణాకర్ (9989400488), బత్తిని కమలాకర్ (84999 05699) గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం, యువతలో ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక జట్లు అధిక సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. టోర్నమెంట్‌కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం పై నిర్వాహకులను సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# కేసీఆర్ జగిత్యాల పర్యటన ఏర్పాట్లపై నేడు బీఆర్ఎస్ కీలక సమావేశం

**- నేడే స్తంభంపల్లిలో "కేసీఆర్ కప్" టోర్నమెంట్ ప్రారంభం**

**- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు : కత్తెరపాక ఉమా కొండయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) ఈ నెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించేందుకు నేడు (సోమవారం) ఉదయం 8:30 గంటలకు బోయినిపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నామని, ఈ సమావేశానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సమావేశానికి సంబంధిత నాయకులు, కార్యకర్తలు సమయానికి హాజరై విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనంతరం, స్థంభంపల్లి గ్రామంలో నిర్వహించనున్న కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తెరపాక ఉమా కొండయ్య తెలిపారు.

# బ్లాక్‌మెయిల్ - ఎక్స్టార్షన్ కేసులో నిందితుడి అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ :బి. వీరప్రసాద్ వెల్లడి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన బ్లాక్‌మెయిల్, ఎక్స్టార్షన్ కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, చంద్రంపేటకు చెందిన గోడిశేల మహేష్ అనే వ్యక్తి జర్నలిస్ట్‌గా తనను పరిచయం చేసుకుని, వేములవాడలోని ఒక సూపర్ మార్కెట్ యజమానితో పరిచయం పెంచుకున్నాడు. అనంతరం ఆ దుకాణంపై అధికారుల ద్వారా తనిఖీలు జరిపిస్తానని, పత్రికల్లో ప్రతికూల కథనాలు ప్రచురిస్తానని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేశాడు.దీనితో పాటు కత్తి చూపిస్తూ ప్రాణహాని హెచ్చరికలు జారీ చేసి, బాధితుడి నుంచి ఫోన్‌పే ద్వారా రూ.42,000 వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ తరువాత కూడా మరింత డబ్బులు ఇవ్వాలని పలుమార్లు ఫోన్ చేసి వేధింపులకు పాల్పడ్డాడు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. ఈ చర్యలో ఎస్‌ఐ రామ్మోహన్, కానిస్టేబుల్ గోపాల్ కీలక పాత్ర పోషించారు. కేసుకు సంబంధించిన సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నారు.తదుపరి నిందితుడిని కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా సీఐ బి. వీరప్రసాద్ మాట్లాడుతూ, ఇలాంటి బెదిరింపులు, మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# కృషి, పట్టుదలే విజయానికి మార్గం

**- భాజపా కరీంనగర్ జిల్లా సీనియర్ నేత : అనుమల్ల చంద్రమౌళి**

**-ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు అనుమల్ల చంద్రమౌళి అభినందనలు**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్)కరీంనగర్ జిల్లా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన విజయానికి వారి కృషి, పట్టుదల, క్రమశిక్షణ ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఈ విజయాన్ని మరింత ఉన్నత లక్ష్యాల వైపు దారితీసుకుని భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలని, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అనుమల్ల చంద్రమౌళి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే సత్యం ప్రత్యేక చొరవతో సొంతింటి కల సాకారం

**- 25 ఏళ్ల నిరీక్షణకు ముగింపు - సొంతింట్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారులు**

**- గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య చేతులమీదుగా సన్మానం - శుభాకాంక్షలు**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామంలో ఆదివారం ఆనంద వాతావరణం నెలకొంది. రాపర్తి హారిక – గణేష్, కొంకటి రాధా – శ్రీనివాస్ దంపతులు చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సహకారంతో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య పాల్గొని లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి, మిఠాయిలు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు భావోద్వేగంగా మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా రేకుల షెడ్డులోనే నివసించామని, ఎమ్మెల్యే సత్యం ప్రత్యేక చొరవతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పథకం వల్ల తమ చిరకాల సొంతింటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గృహప్రవేశం వేడుక గ్రామంలో సంతోషభరిత వాతావరణాన్ని నెలకొల్పింది.

# మంథని మారు మూల ప్రాంతంలో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**కర్రు సురేష్ రాష్ట్ర కన్వీనర్**






మంథని ( ప్రశ్న న్యూస్) ప్రభుత్వ నిధులు సి ఎస్ ఆర్ నిధులను ప్రత్యేక శ్రద్ధతో కేటాయిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధన్యవాదములు-కర్రు సురేష్, రాష్ట్ర కన్వీనర్, పి ఆర్ టి యు టి ఎస్ పునఃనిర్మాణ కమిటీ కమిటీ ఒకప్పుడు అటవీ ప్రాంతం విద్యాభ్యాసన కు అనుకూలంగా లేని ప్రాంతం నేడు హైదరాబాద్ లాంటి ప్రాంతంలో కార్పొరేట్ పాఠశాలలో లేని సౌకర్యాలకు మించిన సౌకర్యాలు నేడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో ప్రభుత్వ పాఠశాలలు ఇటు ప్రభుత్వ నిధులు,అటు సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలు ఆధునిక హంగులతో ముస్తాబు అవుతున్నాయి. ఒక గొప్ప ఆలోచన తో మారుమూల ప్రాంతం కాదు ఇది ప్రభుత్వ పాఠశాలలో కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించే మహోన్నత విద్యానిలయాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చొరవ చూపిస్తున్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పి ఆర్ టి యు టి ఎస్ పునః నిర్మాణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ కృతజ్ఞతలు తెలియ జేశారు.గొప్ప ఆలోచన విధానం కలిగిన శ్రీధర్ బాబు ఇదే విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి త్వరలో శ్రీకారం చూపుతారని ఆశిస్తున్నాము అని కర్రు సురేష్ కోరారు.శ్రీధర్ బాబు ప్రభుత్వ విద్యాభివృద్ధికి చేస్తున్న ఈ మహా యజ్ఞానికి సహకరిస్తున్న రామ్ కి ఫౌండేషన్ స్మైల్ ఫౌండేషన్ లకు కర్రు సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మేడ్చల్ రోడ్లపై 'మురుగు' కష్టాలు

**పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ..**

**ప్రజల సమస్యలపై ఏది.?**

**నరకప్రాయంగా ప్రయాణం**

**పట్టించుకోని డిప్యూటీ కమిషనర్**





మేడ్చల్(ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి మేడ్చల్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని మేడ్చల్ ఆర్టీసీ బస్ డిపో సమీపంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణించే 44వ జాతీయ రహదారి ఇప్పుడు మురుగు కుంటను తలపిస్తోంది. స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డుపై మురుగునీరు ఏరులై పారుతుండటంతో వాహనదారులు, ప్రయాణికులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**నరకప్రాయంగా ప్రయాణం..**

ఆర్టీసీ డిపో సమీపంలో రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు పడటమే కాకుండా, మురుగునీరు నిలిచిపోయి ఉండటంతో ఆ ప్రాంతం దుర్వాసనతో నిండిపోయింది. ద్విచక్ర వాహనదారులు ఈ మురుగునీటి గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. భారీ వాహనాలు వెళ్తున్నప్పుడు ఆ మురుగునీరు కాలినడకన వెళ్లే ప్రయాణికులపై పడుతుండటంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని డిప్యూటీ కమిషనర్..**

స్థానిక ప్రజల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా, మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుదాన్శు మాత్రం ఈ సమస్యపై కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

"అధికారులకు కేవలం ఆస్తి పన్నులు, ఇతర వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజలు ఎదుర్కొంటున్న కనీస మౌలిక వసతుల కల్పనపై లేదు" అని ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు.

**సమస్యను గాలికొదిలేసిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోరా.?**

రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి, మురుగునీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను చక్కదిద్దాలి.

సమస్యను గాలికొదిలేసిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. పన్నుల రూపంలో వసూలు చేస్తున్న నిధులను ప్రజా సౌకర్యాల కోసం సక్రమంగా వినియోగించాలి. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ నరకయాతన నుండి మేడ్చల్ ప్రజలకు విముక్తి కలిగిస్తారో లేదో వేచి చూడాలి.

# ఘనంగా అనుముల భాస్కర్ తనయుడు ఈషాన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- మాస్టర్ ఈషాన్ రెడ్డి ఉన్నత లక్ష్యాల దిశగా పయనించాలి**

**- హాజరైన అతిథుల ఆశీస్సులు - శుభాకాంక్షలు**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అనుముల భాస్కర్ – దివ్య దంపతుల తనయుడు ఈషాన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బంధు మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన అతిథులు మాట్లాడుతూ… చిన్నారి ఈషాన్ రెడ్డి ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఎదిగి, భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆశీర్వదించారు. సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా ఎదగాలని, విద్యలోనూ, వ్యక్తిత్వ వికాసంలోనూ ప్రతిభ కనబరచాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# మెహదీపట్నం స్కైవాక్.. ఇంజనీరింగ్ అద్భుతం

- నడవడానికి వంతెన కడితే.. పాకాల్సి వస్తోంది
- స్కైవాక్ ప్రపంచలోనే ఎనిమిదో వింత
- కాగితాలలో డిజైన్ జేబుల్లోకి కోట్లలో ప్రజల సొమ్ము
- ఈ డిజైన్ చేసిన ఇంజనీర్లు అధికారులు ఎప్పుడైనా నడిచారా.?
- ఉన్నత అధికారులు, కమిషనర్లు నిద్రపోతున్నారా.?
- ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం
- సోషల్ మీడియాలో పేలుతున్న సెటైర్లు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరం అంటేనే అద్భుతమైన కట్టడాలకు నిలయం. చార్మినార్, గోల్కొండ మొదలు ఐటీ కారిడార్‌లో ఆకాశాన్ని తాకే భవనాలు, జిగేల్‌మనే కేబుల్ బ్రిడ్జి ఇలా ఎన్నో కట్టడాలు నగరానికి మణిహారంలా ఉన్నాయి. వాటిని చూసి మురిసిపోయే లోపే మెహదీపట్నంలో నిర్మించిన స్కైవాక్ నవ్వుల పాలు చేస్తోంది. ఆ స్కైవాక్ నిర్మాణం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రతి ముగ్గురిలో ఒక ఇంజనీర్ ఉన్న దేశంలో ఇలాంటి వింతైన నిర్మాణం జరగడం చూస్తుంటే ఇది ఇంజనీరింగ్ అద్భుతమా.? లేక ప్రపంచ ఎనిమిదో వింత అనే సందేహం కలగక మానదు. వివరాల్లోకి వెళితే మెహదీపట్నం జంక్షన్ వద్ద పాదచారుల కష్టాలను తీర్చడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మకమైన స్కైవాక్ ప్రాజెక్టును చేపట్టింది. సుమారు 390 మీటర్ల పొడవు కలిగిన ఈ స్కైవాక్ కోసం దాదాపు 33 కోట్ల రూపాయలకు పైగా నిధులు వెచ్చించారు. ఇది రైతు బజార్ వైపు నుంచి మొదలై డిఫెన్స్ ఏరియా మీదుగా బస్ స్టాప్ వరకు కనెక్ట్ అయ్యేలా డిజైన్ చేశారు. నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తున్న తరుణంలో స్కైవాక్ డిజైన్ చూసి స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. అప్పటికే ఆ మార్గంలో ఉన్న ఫ్లైఓవర్ ఉండగా దాని కింద నుంచి ఈ స్కైవాక్ నిర్మించారు. అయితే ఫ్లైఓవర్ తప్పించటం కోసం స్కైవాక్ డిజైన్ మార్చారు. దీంతో సాధారణ పౌరులు నడవడానికి కాకుండా కమెండోల శిక్షణ కోసం దీనిని కట్టినట్టు ఉందని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేస్తున్నారు. 'ఈ బ్రిడ్జి డిజైన్ చేసిన వారు ఎప్పుడైనా నడిచారా.? లేక కేవలం కాగితాల్లో గీసి కోట్లు జేబులో వేసుకున్నారా.?' అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా ఇది ప్రపంచంలోనే ఎనిమిదో వింత అని డిజైన్ చేసిన ఇంజనీర్లకు నిజంగా గొప్పవారని సెటైర్లు వేస్తున్నారు. వాస్తవానికి ఈ స్కైవాక్ పనులు 2022 ప్రారంభం అయినప్పటికీ డిఫెన్స్ స్థలాల సేకరణ, ఇతర సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరుగుతూ వచ్చింది. 2024-25 నాటికి ఇది పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న లోపాలను సరిదిద్దకుండా దీనిని ప్రారంభిస్తే అది ప్రజాధనం దుర్వినియోగం చేయడమే అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన ఈ కట్టడం, ట్రాఫిక్ చిక్కులను తీర్చి పాదచారులకు రక్షణ కల్పించాల్సింది పోయి వారికే సవాలుగా మారడం దురదృష్టకరమని అంటున్నారు. అధికారులు స్పందించి కనీసం ఇప్పుడైనా అందులోని లోపాలను సరిదిద్ది సామాన్యుడు సులభంగా నడిచేలా మార్పులు చేయాలని కోరుతున్నారు.

# మురికి కాలువ సమస్య తీర్చలేరా.?

గజ్వేల్ రహదారి పైనే ఇంత అధ్వాన దుస్థితి

వార్డు కౌన్సిలర్ అధికారులు సమస్యలు గాలికి వదిలేసారా.?

దుకాణదారులు ఆవేదన పట్టేది ఎవరికి.?

రోజు రోజుకి దిగజారి పోతున్న గజ్వేల్ మున్సిపల్ అధికారుల పనితీరు



గజ్వేల్(ప్రశ్న న్యూస్) సాక్షాత్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గం లో అధికారుల అలసత్వం అడుకడుగున కనిపిస్తున్న పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ప్రధాన రహదారి, ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ ప్రధాన రహదారి ఎడమవైపున మార్గంలో సిరి ఎంక్లేవ్ సమీపంలోని శ్రీజ బైక్ పాయింట్ వద్ద మురికి కాలువలో చెత్త, మురుగు నీరు నిల్వ ఉండడంతో తీవ్ర సమస్యగా మారి తీవ్ర దుర్గంధం వ్యాపిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమలు విపరీతంగా పెరిగి, సమీప దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 6 వ వార్డు పరిధిలో ఉన్న ఈ సమస్యపై దుకాణ యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు పూడికతో నిండిపోవడం వల్ల మురుగు నీరు సరిగా పారకుండా రోడ్డుమీదికి చేరి మరింత ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, మురికి కాలువలను శుభ్రం చేసి పూడిక తొలగించాలని దుకాణదారులు కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "మురుగు నీరు రోడ్డుమీదికి రావడం వల్ల వ్యాపారాలు కూడా దెబ్బతింటున్నాయి. దుర్వాసన, దోమలతో రోజూ బాధపడుతున్నాం. వెంటనే పరిష్కారం చూపాలి" అని వారు తెలిపారు.

# వెట్రి తమిళనాడు సూపర్ యాప్

## - ఏఐతో పాలన అందిస్తామన్న విజయ్



చెన్నై (ప్రశ్న న్యూస్) తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, నటుడు విజయ్.. డీఎంకే ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కన్యాకుమారి జిల్లాలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, తమ పార్టీ అధికారంలోకి వస్తే అందించబోయే పాలనా నమూనాను ప్రజల ముందుంచారు. అవినీతికి ఆస్కారం లేకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. మహాధనపురంలో జరిగిన సభలో విజయ్ మాట్లాడుతూ "ప్రజలు తమకు హక్కుగా రావాల్సిన పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదు, లంచాలు ఇవ్వాల్సిన అవసరం అంతకన్నా లేదు. ప్రభుత్వ పథకాలే నేరుగా మీ ఇంటి తలుపు తడతాయి" అని స్పష్టం చేశారు. దీనికోసం తమిళనాడులోని ప్రతి కుటుంబానికి ఆధార్ తరహాలో 'ప్రయారిటీ కార్డ్' జారీ చేస్తామన్నారు. ఈ కార్డులో కుటుంబ సమగ్ర సమాచారం ఉంటుందని, తద్వారా పుట్టినప్పటి నుంచి అన్ని సంక్షేమ ఫలాలు సజావుగా అందుతాయని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతి తీవ్రస్థాయిలో ఉందని, కింది స్థాయి అధికారుల నుంచి మంత్రుల వరకు లంచాలు వెళ్తున్నాయని విజయ్ ఆరోపించారు. తాను చెప్పేవి కట్టుకథలు కావని, సాంకేతికతతో శాస్త్రీయంగా అమలు చేయగల ప్రణాళికలని స్టాలిన్‌ను ఉద్దేశించి అన్నారు. టీవీకే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 'తమిళనాడు ప్రభుత్వ సేవా పథకం' అమలు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ సేవలన్నింటినీ ఒకేచోట అందించేందుకు 'వెట్రి తమిళనాడు సూపర్ యాప్' అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను తీసుకొస్తామన్నారు. పాలనలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తామని, 10 లక్షల మంది మద్దతిచ్చిన ప్రజా వినతులను అసెంబ్లీలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అప్పు రూ.10.05 లక్షల కోట్లు దాటిందని ఆందోళన వ్యక్తం చేసిన విజయ్, పన్నులు పెంచకుండానే ఆదాయాన్ని పెంచుతామని తెలిపారు. టీవీకే ప్రభుత్వం వస్తే తమిళనాడును దేశానికే ఏఐ, డిజిటల్ రాజధానిగా మార్చి, ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

# గజ్వేల్‌లో వక్ఫ్ బోర్డు భూముల స్వాహా

## అధికారుల మౌనం వెనుక ఏముంది.?

- సర్వే నెంబర్ 400 లో అనుమతులు లేకుండా అడ్డగోలుగా నిర్మాణాలు
- మున్సిపల్, రెవిన్యూ శాఖల నిర్లక్ష్యం తీవ్రంగా ప్రశ్నార్థకం
- వక్ఫ్ బోర్డు భూముల కబ్జాలో అంతర్గత సహకారం.?
- వక్ఫ్ బోర్డు మూతవల్లి డ్యూటీ చేస్తున్నారా.?
- గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ స్పందించాలని స్థానికుల విన్నపం





గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (ప్రశ్న న్యూస్) గజ్వేల్ నియోజకవర్గంలో వక్ఫ్ బోర్డు భూములు క్రమంగా కనుమరుగవుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కోట్ల విలువైన ఈ భూములు ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమణలకు గురవుతూ, అక్రమ నిర్మాణాలు వేగంగా పెరుగుతున్నాయి. బాధ్యత వహించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానికంగా అందుతున్న సమాచారం ప్రకారం, 16వ వార్డు సర్వేనెంబర్ 400 లో వక్ఫ్ బోర్డు భూములపై కొందరు కబ్జా చేసి ఇలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, అసలు అనుమతులు లేకుండా దుకాణాలు, బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక లంచాలే కారణం అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్ కార్యాలయం పూర్తిగా అవినీతి అక్రమాలను నిర్లక్ష్యంను ప్రదర్శిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి కలిగిస్తోంది.

### రెవెన్యూ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం..

గజ్వేల్ నియోజకవర్గం లో రెవిన్యూ శాఖ పాత్ర కూడా ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులే మౌనం వహించడం వెనుక లంచాల వ్యవహారం ఉందా.? అనే అనుమానం వ్యక్తమవుతోంది.

భూముల రికార్డులు మార్పులు, సర్వే లోపాలు, ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం చేయడం అన్ని కలిసి ఆక్రమణదారులకు అనుకూల పరిస్థితులు సృష్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### మూతవల్లీ వర్ఫ్ బోర్డ్ భూముల కబ్జాలకు సహకరిస్తునారా.?

గజ్వేల్ నియోజకవర్గంలో అత్యంత ఆందోళన కలిగిస్తున్న విషయం ఏమిటంటే మూతవల్లిలా రక్షణలో ఉండాల్సిన భూములు భక్షనకు గురికావడం వెనక వాళ్ల హస్తం ఉందని వక్ఫ్ బోర్డు రక్షణలో ఉండాల్సిన భూముల నిబంధనల, పాలకుల లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొంతమంది ముతావల్లీలు, సిబ్బంది ఆక్రమణదారులకు పూర్తిగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అంతర్గతంగా జరుగుతున్న ఈ అవినీతి సహకారం వల్లే భూములు వేగంగా కబ్జా అవుతున్నాయని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఎమ్మార్వో, ఉన్నతాధికారులు స్పందించి, గజ్వేల్ పరిధిలోని వక్ఫ్ భూములపై ప్రత్యేక సర్వే నిర్వహించి కబ్జా చేసిన నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వక్ఫ్ భూములు మతపరమైన, సామాజిక అవసరాలకు ఉపయోగపడాల్సిన ఆస్తులు. అలాంటి భూములు కొందరి స్వార్థానికి బలి కావడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. మూతావల్లీ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి వక్ఫ్ బోర్డు భూముల కబ్జాలను అరికట్టకపోతే, భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో నష్టం సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైన అధికారుల చర్యలు ఉంటాయా.? లేక విధి నిర్వహణలో నిర్లక్ష్యం, మౌనం కొనసాగుతుందా.? అనేది చూడాల్సిందే.

# అమర్‌నాథ్ యాత్ర 2026 షెడ్యూల్ విడుదల

## - 57 రోజుల పాటు యాత్ర



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పవిత్ర అమర్‌నాథ్ యాత్ర 2026 షెడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది యాత్ర జులై 3న ప్రారంభమై, 57 రోజుల పాటు కొనసాగి ఆగస్టు 28న రక్షాబంధన్ పర్వదినం రోజున ముగుస్తుందని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వివరాలను పంచుకుంది. షెడ్యూల్ ప్రకారం యాత్ర ప్రారంభానికి ముందు జూన్ 29న జ్యేష్ఠ పూర్ణిమ సందర్భంగా శివుని ఆశీస్సులు కోరుతూ 'ప్రథమ పూజ' నిర్వహిస్తారు. యాత్ర కోసం ఈ నెల 15 నుంచి అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న జమ్మూకశ్మీర్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్?బీఐ, యస్ బ్యాంక్‌లకు చెందిన 554 బ్రాంచుల ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతుల్లో భక్తులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

దక్షిణ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో సముద్ర మట్టానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న హిమాలయ గుహలో ఈ పుణ్యక్షేత్రం ఉంది. ఇక్కడ సహజసిద్ధంగా ఏర్పడే మంచు లింగాన్ని శివుని స్వరూపంగా భక్తులు విశ్వసిస్తారు. భక్తులు రెండు మార్గాల ద్వారా ఈ యాత్రను పూర్తి చేసుకోవచ్చు. ఒకటి సాంప్రదాయ పహల్గామ్ మార్గం కాగా, మరొకటి బల్తాల్ మార్గం. పహల్గామ్ మార్గంలో 34 కిలోమీటర్ల ట్రెక్కింగ్ ఉంటుంది, దీనికి 3-5 రోజులు పడుతుంది. బల్తాల్ మార్గం 14 కిలోమీటర్లు మాత్రమే ఉండి, యాత్ర పూర్తి చేసి అదే రోజు బేస్ క్యాంప్‌కు తిరిగి రావచ్చు. ఈ రెండు మార్గాల నుంచి హెలికాప్టర్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588